నల్లగొండ

# వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 22, జూన్ 2024 | 16 పేజీలు






## కోటీశ్వరులను చేయడమే మహిళా పథకం లక్ష్యం

జిల్లా కలెక్టర్ హనుమంత కే.జెండగే

2లో...

# ఒత్తిడిని అధిగమించే సాధనం యోగా



- మొదటిసారిగా 2015 జూన్ 21న నిర్వహణ
- ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా యోగా దినోత్సవం
- ఆసనాలు వేసిన విద్యార్థులు, ఉద్యోగులు
- ర్యాలీలు, సమావేశాల నిర్వహణ

ప్రభాతవార్త, సూర్యాపేట : కంప్యూటర్ యుగంలో రోజురోజుకు మానవుల జీవితం యంత్రంలా తయారైంది. దీంతో ప్రతి ఒక్కరు ఒత్తిడికి గురవుతున్నారు. ప్రశాంతత లేని జీవితాన్ని గడపాల్సిన పరిస్థితి నెలకొంది. తీవ్ర ఒత్తిడితో బిపి, షుగర్ తదితర వ్యాధులకు గురికావాల్సిన పరిస్థితి నెలకొంది. ఎప్పుడైతే మానవుడు ప్రశాంతమైన జీవితం గడుపుతాడో ఆరోగ్యంగా ఉంటాడు. ప్రజల్లో చైతన్యాన్ని కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తారు. యోగా ప్రాధాన్యతను తెలియజేస్తూ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో యోగా దినోత్సవం గత దశాబ్ద కాలంగా జరుపుకుంటున్నారు. 2015 సంవత్సరం జూన్ 21న మొదటిసారిగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకున్నారు. శుక్రవారం 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో నిర్వహించారు. ఆసనాలను వేశారు. యోగా ప్రాధాన్యతను తెలియజేశారు. 2వ పేజీలో...





# నిరుపయోగంగా రైతు వేదికలు

- వృధాగా లక్షలు వెచ్చించి నిర్మించిన రైతు వేదికలు
- రైతు వేదికల్లో రైతులకు శిక్షణ ఏది

2లో...

నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి : గత కేసీఆర్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రైతు వేదికలు నిర్మించారు. లక్షలు వెచ్చించి ఐదువేల రైతులకు ఒక రైతు వేదిక నిర్మించారు. మండలంలోని నాలుగు రైతు వేదికలు నిర్మించారు. నిర్మించిన నాటి నుంచి నేటి వరకు ఏమాత్రం రైతులకు ఉపయోగపడటం లేదని విమర్శలున్నాయి. ప్రస్తుతం రైతులకు ఖరీఫ్ సీజన్ కావడంతో రైతులు ఏ విత్తనాలు వేయాలి, పంట మార్పిడి చేయాలి తదితర విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రతీ గ్రామంలో ఉదయం వ్యవసాయ విస్తీరణాధికారి ఆ గ్రామంలోని రైతు సంఘం నాయకులతో కలిసి రైతులకు శిక్షణ ఇవ్వాలి. ప్రతీ రోజు శిక్షణ ఇచ్చి భూసార పరీక్షలు చేయాలి. ఏ సమయంలో ఏ పంటలు వాడాలి. ఏ సమయంలో ఎరువులు ఎప్పుడు వాడాలి, ఏ సమయంలో ఏ క్రిమి సంహారక మందులు వాడాలో రైతులకు శిక్షణ ఇవ్వాలి. వ్యవసాయాధికారులు ఫొటోలకు పోజులిచ్చి ఇంటి ముఖం పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఐదువేల ఎకరాలకు ఒక విస్తరణ అధికారి, ప్రతీ మండలానికి వ్యవసాయాధికారి, ప్రతీ డివిజన్‌కు ఏడీఏ ఉంటారు.

# సహకార శాఖపై కలెక్టర్ కూపీ

- సమగ్ర విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్
- విచారణలో నిమగ్నమైన బీసీవో

వార్త కథనానికి స్పందన




16లో...

## సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలి

పనులపై సమీక్షించిన కలెక్టర్



16లో...

# ఒత్తిడిని అధిగమించే సాధనం యోగ









మొదటి పేజీ తరువాయి

2014 సెప్టెంబర్ 27 ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యోగా దినోత్సవం నిర్వహించాలని ప్రతిపాదించారు. ఐక్యరాజ్య సమితిలోని 193 దేవాలకు గాను 177 దేశాలు నరేంద్ర మోదీ ప్రతిపాదనకు మద్దతు తెలిపారు. ఐక్యరాజ్యసమితిలోని శాశ్వత సభ్య దేశాలైన బ్రిటన్, అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్ దేశాలు సైతం మద్దతు తెలపడంతో 2015 జూన్ 21న మొదటిసారిగా యోగా దినోత్సవం జరుపుకున్నారు. మొదటగా ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోగా దినోత్సవం ప్రారంభించగా ప్రపంచంలో 84 దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. నాటి నుండి ప్రతి సంవత్సరం యోగా దినోత్సవం నిర్వహిస్తూ పలు కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో యోగా దినోత్సవ కార్యక్రమాలు మిన్నంటాయి. విద్యాసంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ఉపాధ్యాయులు ఆసనాలు వేశారు. సూర్యాపేట, నల్లగొండ, భువనగిరి జిల్లా పోలీసు కార్యాలయాల్లో యోగా దినోత్సవం చేపట్టారు. పలుచోట్ల ర్యాలీలు తీశారు. విద్యాసంస్థల్లో సెమినార్లు నిర్వహించి వక్తలు యోగ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆధునిక సమాజంలో మానసిక ఒత్తిడి, సమస్యలు లేని జీవితం లేదు. పని ఒత్తిడి ఆర్థికపరమైన సమస్యలు ఇతర ఇబ్బందుల కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. అందుకే రోజు ఒక అర్ధగంట యోగా చేస్తే ఆరోగ్యకరమైన జీవితానికి తోడ్పడుతుంది. బిజీ జీవితాలకు యోగా ఉపశమనం కల్పిస్తుంది. శరీరాన్ని, ఆత్మను నియంత్రించడంలో యోగా సహాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. శక్తివంతమైన మైండ్ ఫుల్ నెస్ సాదనం యోగ. క్రమం తప్పకుండా యోగా చేస్తే బరువు ఏకాగ్రతతో యోగా చేస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు. తినే రుగ్మతలను యోగా పోగొడుతుంది. యోగాను అభ్యసించే వ్యక్తులు ఒక పద్ధతి ప్రకారం మనస్ఫూర్తిగా ఆహారాన్ని తీసుకుంటారు. యోగాతో మంచి ఆహారపు అలవాట్లను చేసుకోవచ్చు. ఆనందమయ జీవితానికి మంచి సాధనం. ఈ అంశాలన్నీ యోగా దినోత్సవం పురస్కరించుకొని వక్తలు విద్యార్థులకు, ప్రజలకు వివరించి చైతన్యపరిచారు. రోజువారి వేసుకునే దుస్తులు కాకుండా ప్రత్యేక దుస్తులను ధరించి యోగాసనాలు వేశారు. యోగా చేసేటప్పుడు వేసుకునే డ్రెస్సులు కూడా సౌకర్యంగా ఉండాలి. లేనిపక్షంలో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. తేలికైనా ఆభరణాలను ధరించాల్సి ఉంటుంది. సౌకర్యవంతమైన ప్రదేశాన్ని ఏర్పాటు చేసుకొని యోగ నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారు అంటే గొప్పతనము భారతదేశానికే దక్కింది. ఐక్యరాజ్యసమితిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచన మేరకే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రపంచంలోనే పలు దేశాలు యోగా దినోత్సవం అనుసరిస్తూ ఆరోగ్యకరంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు. 2015 జూన్ 21న మొదటిసారిగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడంతో ఆరోజు పది రూపాయల నాణాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసింది. యునైటెడ్ నేషన్స్ పోస్టల్ అడ్మినిస్ట్రేషన్ కూడా పుల స్టాంపులను విడుదల చేసి యోగ ప్రాధాన్యతను తెలియజేసింది. సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో యోగ డేను నిర్వహించారు. విధులను నర్విహిస్తూ కొంతసేపు యోగాకు సమయాన్ని కేటాయించాలని తద్వారా ఆరోగ్యము బాగుంటుందన్నారు. నల్లగొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన యోగాలో అదనపు కలెక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు. ఒత్తిడిని జయించడానికి యోగ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. సూర్యాపేట ఉన్నత యోగా సాధన మండలి ఆధ్వర్యంలో యోగ డే నిర్వహించారు. దేవరశెట్టి వెంకటేశర్లు ఆధ్వర్యంలో యోగా గురువులు కరుణాకర్, శంకరాచారి, చంద్రశేఖర్లు యోగా ప్రక్రియలు చేయించారు. ఆత్మశుద్ధికి యోగా దోహదపడుతుందన్నారు. గిరిజన సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలలో నిర్వహించిన యోగాలో ప్రిన్సిపాల్ సునీల పాల్గొని మాట్లాడారు. నెహ్రూ యువ కేంద్రం, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ సంయుక్త ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు.

# అందుబాటులో లేని రైతు వేదికలు

మొదటి పేజీ తరువాయి

వీరు సైతం తమ ఆధీనంలోని రైతు వేదికలను పర్యవేక్షించి రైతులకు పంటల సాగుపై తగు సూచనలు సలహాలు ఇవ్వాలి. రైతు వేదికలు ఏ మాత్రం రైతులకు ఉపయోగపడటం లేదు. మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక తప్ప మిగతా గోధూర్, వర్షకొండ, వేములకుర్తి గ్రామాలలో గత రైతు వేదికలు తాళాలతో దర్శనమిస్తున్నాయి. రైతు వేదికలను వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వ్యవసాయాధికారులు పర్యటించిన దాఖలాలు లేవు. రైతు వేదికల్లో రైతులకు సూచనలు సలహాలు ఇచ్చే నాథుడే కరువయ్యారు. రైతులకు ఖరీఫ్ సీజన్ కావడంతో.. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు ఏ పంటలు వేయాలో ఏ ఎరువులు వాడాలో తెలియక లబోదిబోమంటున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కావడంతో రైతులకు విత్తనాలు, ఎరువులు ఎప్పుడు వేయాలో శిక్షణ ఇచ్చేవారే కరువయ్యారు. భూసార పరీక్ష కేంద్రాలున్నప్పటికీ రైతులకు భూసార పరీక్షలు చేసిన దాఖలలు లేవు. రైతు వేదికల్లో రైతులకు భూసార పరీక్షలు చేయాలని నివేదిక ఆధారంగా ఏ పంటలు వేస్తే రైతులకు లాభాలుంటాయే వ్యవసాయాధికారులు రైతులకు వివరించి పంటలు వేయాలని రైతు వేదికల్లో తెలియజేయాలి. ఆవేమి పట్టకుండా రైతులు తమకు నచ్చిన పంటలు వేసుకుంటున్నారు. వ్యవసాయాధికారులు అడపా దడపా తాము పర్యటించామని రైతులతో పోజులిచ్చి ఇంటికి పరుగులు పెడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయాధికారి చొరవ తీసుకొని ఈ ఖరీఫ్ సీజన్‌లో ఉదయం పూట రైతులకు వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు శిక్షణ ఇచ్చి రైతులకు ఏ పంటలు వేయాలో ఏ ఎరువులు వాడాలో వారికి తెలియజేస్తే ఈ ఖరీఫ్ సీజన్‌లోనైనా రైతుల బతుకులు బాగుపడతాయని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



**పనిచేయని వారు స్వచ్ఛందంగా వెళ్లిపోవాలి**

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూన్ 21:** ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా సరియైన సేవలు అందించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం పనిచేయని వారు స్వచ్ఛందంగా వెళ్లిపోవాలని, ప్రభుత్వ జీతం పొందుతూ పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ప్రజల కోసమే పనిచేయాలని జిల్లా కలెక్టర్ సీ.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యులు, అధికారులు, హెచ్ఓడిలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్‌లతో సమావేశమయ్యారు. తాను జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని, ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అనేక మార్పులు రావాల్సి ఉందని అన్నారు. వారం రోజుల్లో ఆసుపత్రిలో ఆయా డిపార్ట్మెంట్‌ల వారిగా సమీక్ష నిర్వహిస్తానని, ఇందుకు హెచ్ఎఓడిలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, అధికారులు, సిబ్బంది, డాక్టర్లు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింట్టిండెంట్ నిత్యానంద్, డిసిహెచ్ఎస్ మాతృ, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, టిఎస్ఎంఐడిసి, విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఆయా హెచ్ఓడిలు, స్టాఫ్ నర్స్, పారామెడికల్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



# రింగ్ రోడ్డును దొంగ రోడ్డుగా మార్చిన ఘనత కోమటిరెడ్డిదే

**అనుచరులకు దోచిపెట్టేందుకు ప్లాన్ -3**

**పాదయాత్ర ప్రతి గుండెను కదిలిస్తా**

**ఉద్యమానికి మద్దతుగా కలిసొచ్చేలా చేస్తానన్న కంచర్ల భూపాల్‌రెడ్డి**



**నల్గొండ అర్బన్, ప్రభాతవార్త :** రింగ్ రోడ్డుని దొంగ రోడ్డుగా మార్చి తన అనుచరులకు దోచి పెట్టేందుకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుట్ర పన్నారని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బైపాస్ రోడ్డు కొరకు ఏర్పాటు చేసిన ఆప్షనల్ 3 వలన నష్టపోతున్న బాధితులతో కలెక్టర్ సీ.నారాయణరెడ్డికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో 3వేల కుటుంబాలకు గూడు లేకుండా చేసీ, బాధితుల జీవితాలతో చెలగాడం అడడం మంచిది కాదని హెచ్చరించారు. దీనిని 15 రోజుల్లో ఉపసంహరించుకోకపోతే బాధితులతో కలిసి పాదయాత్ర చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా స్థల పరిశీలన చేసి ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ .. ఆప్షనల్ 3 వలన తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రోడ్లు, భవనాలు, సినీఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దయ ఉంచి ఆప్షనల్ 12లను అమలు పరచాలని కోరారు. లేని యెడల ఆత్మహత్యలే శరణ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కాంచనపల్లి రవీందర్‌రావు, జమలాఖాద్రి, కౌన్సిలర్ మారగోని గణేష్, మెరుగు గోపి, షంశుద్దీన్, గంజి రాజేందర్, వజ్జె శ్రీనివాస్, దొడ్డి రమేష్, సైదిరెడ్డి, బాధితులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత









*హాలియా, ప్రభాతవార్త, జూన్ 21:*

యోగా ప్రతి వ్యక్తికి మానసిక ప్రశాంతత ఏర్పడడానికి దోహదం చేస్తుందని యోగా గురువులు జానీ, సత్యనారాయణరాజులు అన్నారు. శుక్రవారం హాలియాలోని అకాంక్ష, శ్రీశ్లోక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు యోగా అసనాలను వేయిస్తూ, యోగా ప్రాధాన్యతను, యోగా అసనాలను వాటి వల్ల జరిగే ప్రయోజనాలను తెలియజేశారు. అనంతరం పాఠశాలల యజమాన్యం యోగా గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్లు రవీందర్, శ్రీనివాస్‌గుప్తా, కుకుడాల అంజనేయులు, ప్రిన్సిపాల్ సిద్దికి, కుకుడాల సంతోష్, కుకుడాల నరేష్, గుజ్జురి నవీన్, చెరుకు నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**హాలియా ప్రాథమిక పాఠశాలలో:** హాలియా మున్సిపాలిటీలోని ప్రాథమిక పాఠశాలలో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా అసనాలు వేయించి యోగా వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, దివ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో:** హాలియాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవికుమార్ విద్యార్థులతో యోగా అసనాలను వేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యాదయ్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్య పాఠశాలలో:** హాలియాలోని లక్ష్య పాఠశాలలో యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు యోగాను చేసి అనంతరం యోగా అకారంలో కూర్చోని పలువురిని అకర్షించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు ఎన్.సతీష్, ఎన్.విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రపాలనగరం చెరువులో వ్యక్తి మృతదేహం

*రామన్నపేట, జూన్21 ప్రభాతవార్త*

మండలంలోని ఇంద్రపాలనగరం చేపల చెరువులో శుక్రవారం 54 ఏళ్ళ ఓ వ్యక్తి మృతదేహం దొరికినట్లు స్దానిక పోలీసులు తెలిపారు. గ్రామస్దులు ఇచ్చిన సమాచారం మేరకు మృతదేహాన్ని చెరువులో నుండి వెలికితీసి పంచనామా చేయగా మృతుడు బ్లూ కలర్ షర్ట్, బ్లాక్ కలర్ పాయింట్ ధరించినట్లు అతని వద్దే ఒక గుర్తింపు కార్డు లభించగా అందులోని వివరాల ప్రకారం అతని పేరు ఉచ్చిత పాశ్వాన్ అని, ఈస్ట్ సెంట్రల్ రైల్వే, ధన్‌పూర్ డివిజన్, పాట్నా ఉన్న వివరాలతో కూడిన గుర్తింపు కార్డు నెం.0356గా ఉన్నట్లు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం స్దానిక ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ వర్దంతి వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 21 ప్రభాతవార్త*




ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం చౌటుప్పల్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ జీవితన్ని త్యాగం చేశారన్నారు. ఆయన ఆశయాల కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, మహిళా ప్రతినిధి అల్లి స్వాతి, సభ్యులు జంపాల శ్రీశైలం, న్యాయవాదులు బాల్యం వెంకటాచలపతి, రాధా కిషన్‌రావు, భిక్షమయ్య, జక్కర్తి శేఖర్, ఖయ్యూం పాషా, బడుగు శ్రీకాంత్, మేడి సత్యనారాయణ, చామట్ల జంగయ్య, దేశగాని శ్రీశైలం తదితరులున్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు సమావేశం

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 21:*



ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల అంగన్‌వాడీ టీచర్లకు శుక్రవారం హాలియాలో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సీడీపీవో గంధం పద్మావతి ముందుగా టీచర్లతో యోగాను చేయించారు. అనంతరం మాట్లాడుతూ ప్రీ స్కూల్ యొక్క ప్రాముఖ్యత, కొత్త సిలబస్ గురించి పిల్లలచే ఎలా చేయించాలనేది డిస్ట్రిక్ టీం షెడ్యూల్ ప్రకారం అంగన్‌వాడీ టీచర్లకు ట్రైనింగ్ ఇస్తారని ప్రీ స్కూల్ కార్యక్రమాలు ఎలా నిర్వహించాలని, ట్రైనింగ్ ద్వారా టీచర్స్‌కు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు అఫీస్ సిబ్బంది సూపర్‌వైజర్స్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న పది సెక్టార్లుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ ద్వారా సెంటర్స్ విజిట్ చేసి అసెంటర్ పరిధిలో ఉన్న పిల్లలను బరువులు, ఎత్తు తీయాలన్నారు. ఎన్‌హెచ్‌ఎఫ్‌ఎస్ -5 ప్రకారం ప్రతి రోజు కూడా అంగన్‌వాడీ సెంటర్ పరిధిలో ఉన్న పిల్లలందరినీ పిలిపించి కరెక్ట్ బరువు ఎత్తు తీసి చెక్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సువర్ణ, సూపర్‌వైజర్ రమాదేవి, రాజరాజేశ్వరీ, సైదాబేగం, నాగమణి, విజయలక్ష్మి,యాదమ్మ, గౌసియా, వెంకాయమ్మ, ఎస్‌ఏ జావిద్‌ఖాన్, జేఅర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ వాకింగ్ ఫ్రెండ్స్ టీం ఆద్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

*బీబీనగర్, జూన్ 21 ప్రభాతవార్త*



యోగా విన్యాసాలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం లభిస్తుందని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. బీబీనగర్‌లో వాకింగ్ ఫ్రెండ్స్ టీం ఆద్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగా ఆసనాల ద్వారా మనిషి ఆరోగ్యాన్ని, మానసిక ఆనందాన్ని పొందుతారని, యోగా మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల ప్రాముఖ్యతను వివరించారు. వేగవంతమైన ఆధునిక జీవితంలో అంతర్గత శాంతిని కనుగొనడానికి, ఒత్తిడితో పోరాడటానికి శక్తిని అందిస్తుందన్నారు. అంతర్గత శాంతిని సాదించడానికి, ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో సహాపడే ఆసనాలు యోగాలో ఉన్నాయన్నారు. కేవలం ఫిజికల్ ఫిట్‌నెస్‌పై మాత్రమే ప్రభావం చూపించదన్నారు. ఇంటర్నల్ బాడీ శరీరంలోపల పనితీరుపై కూడా ప్రభావం చూపించడం జరుగుతుందన్నారు. గత పదేళ్ల క్రితం ప్రారంభించి నేటి వరకు వాకింగ్ ఫ్రెండ్స్ టీం నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గాల్‌రెడ్డి, అధ్యక్షులు కొలను దేవేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సింగరావు, కార్యదర్శి ఇ.మల్లేశం, మాజీ అధ్యక్షులు కవాడి కొండల్‌రెడ్డి, సభ్యులు ఆల్వా మోహన్‌రెడ్డి, ముత్యంరెడ్డి, లింగారెడ్డి, మహిపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నాంపల్లి ఉపేందర్, విజయ్‌కుమార్, బి.రాములు, జంగారెడ్డి, వెంకటేశం తదితరులున్నారు.

## పంతంగిలో యోగా దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 21 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సదంర్భంగా యోగా సాధకులు చినుకని యువరాజు మాట్లాడుతూ భారతీయ యోగాశాస్త్రం మానవ అంతరంగానికి సంబంధించిన దివ్య శాస్త్రం అన్నారు. మానవులంతా సృష్టితో పరిపూర్ణమైన సామరస్యతను కలిగి ఉండేలా యోగా చేస్తుందన్నారు. ఈ సందర ్భంగా విద్యార్థులకు పలు యోగా ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘుప్రసాద్, పిఈటి కళావతి, పద్మ, కమలాదేవి, నర్సయ్య తదితరులున్నారు.

## ఆర్మీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, జూన్ 21 ప్రభాతవార్త*

మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా సైనిక శిక్షణా కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్, ఎన్సీసి, హెల్త్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో పదో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీబీనగర్ ఆయూష్ డిపార్ట్‌మెంట్ అనుసందానంతో, ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ నాచురోపతి హాస్పిటల్ వారి అనుసంధానంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డా॥కార్తీక్ పాయిళ్ల, డా॥ షర్మిల, డా॥కౌశికలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా ప్రాధాన్యతను, దాని ఉపయోగాలను సవివరంగా వివరించారు. విద్యార్థులు, ఉపాద్యాయులతో పలు యోగా విన్యాసాలు చేయించారు. అష్టాంగ యోగా ప్రాధాన్యతను డా॥శిరీష వివరించారు. ఈ కార్యర్కమంలో డా॥ఎస్.సరోజ, ఫిజికల్ డైరెక్టర్ స్వప్న, ఎన్‌సిసి కో-ఆరిడ్డనేటర్ డా॥పుట్టా రూప, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్లు డా॥విజయలక్ష్మి, డా॥స్రవంతిలను ప్రిన్సిపల్ డా॥ఆర్.పాండురంగశర్మ అభినందిచారు.





## తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్

*చౌటుప్పల్, జూన్ 21 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని క్రీడా పాఠశాలల్లో 2024-25 విద్యా సం.రానికి గాను 4వ తరగతి ప్రవేశాలకు చౌటుప్పల్ మండల స్థాయి సెలెక్షన్స్ ఈ నెల 24న ఉదయం 10 గంటలకు తంగడపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాల నందు నిర్వహించడం జరుగుతుందని ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఆకస్తి గల విద్యార్థినీ, విద్యార్థులు వయస్సు దృవీకరణ పత్రాలు, 3వ తరగతి స్టడీ సర్టిపికేట్లు, 5 పాస్ ఫోటోలు వెంట తీసుకుని శారీరక సామర్థ్య పరీక్ష పోటీల్లో పాల్గొనాలని కోరారు. ఈ పోటీల్లో ఉత్త్తమ ప్రతిభ కనపర్చిన విఆ్యర్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. 4వ తరగతిలో చేరబోయే వారు తేదీ 1.09.2015 నుంచి తేదీ 31.08.2016 మధ్యలో జన్మించిన వారై ఉండాలన్నారు. ప్రవేశం పొందే నాటికి 2023-24 విద్యా సంవత్సరంలో 3వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. పూర్తి వివరాల కోసం ఎంఇఓ కార్యాలయంలో కార్యాలయ సమయాల్లో పీఈటి వి.బిక్కు 9441658829కు ఫోన్ చేసి లేదా పాఠశాల పనివేళలల్లో సంప్రదించి పూరి్త వివరాలు తెలుసుకోవాలని కోరారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

*నడిగూడెం,జూన్21, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన నడిగూడెంలో సర్వేజన ఫౌండేషన్ అధ్యక్షురాలు బండారు కవితా అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని శుక్రవారం కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్య పడుతుందని అన్నారు. ఆత్మను శరీరాన్ని మనస్సును యోగా ఏకీకృతం చేస్తుందని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపు కోవడానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ కృషి అని అన్నారు. మనుషులు ఆత్మ నిగ్రహంతో ఉండాలంటే యోగా తోడ్పడుతుందని ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆసనాలు వేశారు. ఈ



కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్, నాయకులు ఎస్కే లతీఫ్, బండారు శోభారాని, పరబ్రహ్మాచారి, మల్సూర్, వీరన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

*నడిగూడెం,జూన్ 21, ప్రభాతవార్త :*



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎం.సోమయ్య లెక్చరర్‌లు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సోమయ్య మాట్లాడుతూ .. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ చురుకైన పాత్ర పోషించారని అన్నారు. ఎంతోమంది త్యాగాల ఫలితంగా తెలంగాణను సాధించుకున్నట్లు పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్‌లు పిచ్చిరెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు





*కోదాడ ప్రభాతవార్త:*

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని పలు సంఘాలు సంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా వేడుకలను నిర్వహించుకున్నారు.

**ప్రగతి మహిళా మండలిలో....**యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎంపీపీ మల్లెల రాణి, జెడ్పిటీసీ మందలపు కృష్ణకుమారి, మదర్ తెరిసా స్కూల్ ప్రిన్సిపాల్ కనకదుర్గ, ముత్తవరపు లక్ష్మిలు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం మహిళా మండలిలో ఘనంగా నిర్వహించారు.

**కోదాడ కోర్టులో....**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కోదాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్యలు అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీసులతో కలిసి యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ భంగిమలు చేస్తూ యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

**సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో....**అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేలో ఇండియా కోదాడ, సూర్యాపేట జిల్లా కబడ్డీ ట్రైనింగ్ సెంటర్ కోచ్ జాతీయ క్రీడాకారులు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు ఆధ్వరనంయలో స్థానిక కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు.



మండలంలోని సిరిపురంలో నాబార్డ్ ఆర్థిక సహకారంతో మల్లెల రూరల్ డెవెలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల సభ్యులకు నిర్వహిస్తున్న సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ ఇస్తున్నారు. శుక్రవారం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు వాసికర్ల శేషుకుమార్‌కు చెందిన సేంద్రియ సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. తక్కువ భూమిలో ఎక్కువ పంటలను సాగు చేస్తూ నిత్యం ఆదాయం పొందవచ్చునని అన్నారు. నారాయణపురంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న నాగిరెడ్డి కవిత మాట్లాడుతూ .. ప్రతి రైతు కుటుంబ అవసరాల నిమిత్తం సమీకృత వ్యవసాయం చేయాలన్నారు. గో ఆధారిత ఉత్పత్తులతో ఆదాయం పొందవచ్చునని అన్నారు. సేంద్రియ సమీకృత వ్యవసాయ పద్ధతులను ఎలా అనుసరించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## సమీకృత వ్యవసాయ క్షేత్ర పర్యటన

*నడిగూడెం,జూన్21, ప్రభాతవార్త :*

## నైతిక విలువలు లేని మనిషిగా తనకు తానే రుజువు చేసుకొన్న రేవంత్ రెడ్డి

*అనంతగిరి ప్రభాతవార్త:*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రతిపక్ష ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఇంటికి వెళ్లి మరీ తమ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయింపును ప్రోత్సహించటం రాష్ట్ర రాజకీయ చరిత్రలో అత్యంత దురదృష్టకర చీకటి సంఘటన అని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. కేవలం తనకున్న వాగ్దాటితో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం మీద ఉన్న ప్రజల అసంతృప్తిని రెచ్చగొట్టి ముఖ్యమంత్రి అయ్యాడని చెప్పారు. ఇన్నాళ్లు మాట మీద నిలబడని వ్యక్తి అనుకొన్నాం కాని ప్రతిపక్ష ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళి పార్టీ ఫిరాయింపును ప్రోత్సహించిన తీరును చూస్తే రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం, నీతి, నిజాయితీ, నైతిక విలువలు లేని మనిషిగా తనకు తాను నిరూపించుకొన్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి వ్యవహార శైలి చూస్తుంటే ఆంధ్రప్రదేశ్‌ను వదిలిన గ్రహణం తెలంగాణ వైపుకు మళ్ళిన భావన కలుగుతున్నదని చెప్పారు. రేవంత్ రెడ్డి మోసపూరిత, అప్రజస్వామిక విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో ప్రజాస్వామ్య వాదులందరూ ఉద్యమాల బాట పట్టాల్సిన ఆవశ్యకత ఉన్నదని చెప్పారు.

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**నడిగూడెం,జూన్21, ప్రభాతవార్త** :కోదాడ పట్టణంలో నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూళ్ళపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశబోయిన మురళీకృష్ణ అన్నారు.శుక్రవారం మండల విద్యాశాఖాధి కారి ఎం.డీ.సలీంషరీఫ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కోదాడ పట్టణంలో పలు ప్రైవేటు స్కూల్స్‌లో యద్దేశ్చగా పుస్తకాలను విక్రయిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తూ తల్లిదండ్రులు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని మురళీకృష్ణ ఎండీవోకు విన్నవించారు.



## ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

*మునగాల ప్రభాతవార్త:*

ఆంక్షలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలని సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ కోరారు. అసెంబ్లీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి రాగానే అమలు అన్నారన్నారు. ఇచ్చిన ప్రతి హామీ డిసెంబర్ 8వ తారీఖు నాడే అమలు చేస్తామని, ఆరు గ్యారెంటీల హామీలతో ప్రజలను నమ్మించి అధికారం చేపట్టిన, రేవంత్ రెడ్డి ప్రభుత్వం 7 నెలలు గడుస్తున్నా పూర్తిస్థాయిలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పాలన పక్కకు పెట్టి రాజకీయాల మీద దృష్టి పెట్టి ప్రతిపక్ష నాయకుల ఇతర పార్టీల ఎమ్మెల్యేలను, చేరికలను ప్రోత్సహించే పనిలో ఉండటం బాధాకరమని అన్నారు. రెండు లక్షల రైతు రుణమాఫీ ఇంత వరకు చేపట్టకపోవడం బాధాకరమని, కావున వెంటనే ఏకాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

## తెలంగాణ జాతిపిత జయశంకర్‌కు ఘన నివాళులు

*కోదాడ ప్రభాతవార్త:*



తెలంగాణ ఉద్యమానికి దిశా నిర్దేశం చేసి తెలంగాణ సాధన కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు పలువురు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ముందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎడమ కాల్వ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, తెలంగాణ ఉద్యమం సీనియర్ నాయకుడు రాయపూడి వెంకటనారాయణ, కౌన్సిలర్స్ గుండెల సూర్యానారాయణ, ఎస్‌కే.షఫీ, గంధం యాదగిరి, బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.

## బకాయి పడ్డ బిల్లులు చెల్లించాలి

*నడిగూడెం,జూన్21, ప్రభాతవార్త :*

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న ఏజెన్సీలకు బకాయిపడ్డ బిల్లులను వెంటనే చెల్లించాలని మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. 9,10వ తరగతి విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనానికి సంబంధించి బిల్లులు 2023 సెప్టెంబర్ నుంచి చెల్లించడం లేదన్నారు. పది మాసాలుగా బిల్లులు ఇవ్వకపోవడంతో ఏజెన్సీల సభ్యులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. అధికారులకు పలు సార్లు విన్నవించినప్పటికి మంజూరు చేయాలన్నారు. ఆందోళన చేపట్టినప్పటికి స్పందన కొరవడిందని అన్నారు. బిల్లులు రాకపోవడంతో అప్పులు తెచ్చి భోజన పథకాన్ని నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బిల్లులు మంజూరైన తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టడమే సరిపోతుందని, కష్టపడి భోజన పథఖాన్ని నిర్వహంచినప్పటికి లాభం పరిస్థితి లేదన్నారు. మధ్యలో ఏజెన్సీలను రద్దుచేసుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిపడ్డ భోజన పథక బిల్లులను మంజూరు చేయాలని కోరారు.

# యోగా భారతదేశ వారసత్వ సంపద - శంకరయ్య

నల్లగొండ

వార్త



### ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

నార్కట్‌పల్లి, జూన్ 21 ప్రభాతవార్త

యోగ భారతదేశ వారసత్వ సంపద అని ప్రముఖ యోగా గురువు శంకరయ్య అభివర్ణించారు.శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిఆ పాల్గొని మాట్లాడుతూ మోగా యొక్క ప్రాముఖ్యతను విద్యార్ధులకు వివరించారు. తనువును మనసును ఏకం చేసే అద్భుతమైన ప్రక్రియ యోగా అని రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని , ప్రతి ఒక్కరూ యోగాను ఆచరిస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సామూహికంగా యోగాసనాలను విద్యార్ధులు, అధ్యాపకులు



సాధన చేశారు. అనంతరం సాధికారతకు యోగా ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ మద్దిలేటి, ఓఎస్డి కొప్పుల అంజిరెడ్డి, డా॥ప్రేమ్ సాగర్, మారం వెంకటరమణారెడ్డి, డా॥హరీష్ కుమార్, డా॥నీలకంఠం శేఖర్, డా॥స్వప్న, సైదులు, సుధాకర్ తదితర అధికారులు విద్యార్ధులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని బొడ్రాయికి పూజలు


నార్కట్‌పల్లి, జూన్ 21 ప్రభాతవార్త



వరుణదేవుడి కరుణ కరువై సకాలంలో కావలసినంత వర్షాలు లేక అటు రైతులు ఇబ్బందులు పడడమే కాకుండా ఇటు త్రాగు నీటికి కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపధ్యంలో నార్కట్‌పల్లి మండల కేంద్రంలో సకాలంలో వర్షాలు పడేలా చూడాలని గ్రామ బొడ్రాయికి మొక్కి ప్రతి ఇంటి నుండి బిందెలతో నీళ్ళు పోస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామస్థులు.ఉదయం 7 గంటల నుండి ప్రజలు తమ ఇంటి నుండి బిందెలతో నీళ్ళు తీసుకుని వెళ్ళి బొడ్రాయికి సమర్పించారు.కులాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ ప్రత్యేక పూజలు నిర్వహించి వర్షాలు కురవాలని మొక్కుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిలో ఎంపిటిసిల జిల్లా ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, ఐతరాజు యాదయ్య మాజి ఎంపిటిసి, మాజి ఎంపిటిసి రాధారపు విజయలక్ష్మి భిక్షపతి, దైద నాగరాజు, పుల్లెంల లింగయ్య, బోడ శంకర్, జిల్లా చిన్న, కట్టంగూరు నరేష్, పట్టణంలోని స్త్రీలు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైబ్రా పరిశ్రమ కార్మికుల బకాయిలను మంజూరు చేయించాలని కలెక్టర్‌కు వినతి

బీబీనగర్, జూన్ 21 ప్రభాతవార్త



బీబీనగర్‌లోని వైబ్రా అటోమేట్ లిమిటెడ్ పరిశ్రమలో పనిచేసిన 147 మంది కార్మికులకు రావాల్సిన రూ.12 కోట్ల పైబడి బయాకిలను వెంటనే మంజూరు చేయించి ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 12 సం.రాల క్రితం పరిశ్రమ మూతపడిందని, ఇప్పటి వరకు ఒక్క కార్మికులకు చెల్లించలేదన్నారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, ప్రధాన కార్యదర్శి చందా మహేందర్‌గుప్తా, వైబ్రా యూనియన్ ప్రధాన కార్యదర్శి బద్దం భిక్షపతి, మాటూరి భిక్షపతి, ఎస్.కృష్ణలు వినతిపత్రం అందజేశారు.

## యోగా ఆరోగ్యకరమైన జీవనశైలికి మార్గం : ప్రొఫెసర్ వికాస్ భాటియా

బీబీనగర్, జూన్ 21 ప్రభాతవార్త

యోగా ఆరోగ్యకరమైన జీవనశైలికి మార్గం వంటిదని ఎయిమ్స్ డైరెక్టర్ డా॥వికాస్ బాటియా అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని ఎయిమ్స్‌లో స్వయం సమాజం కోసం యోగా కార్యక్రమాలను నిర్వహించారు. ఎయిమ్స్‌లో గత వారం నుంచి యోగా వారోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. వ్యక్తులను ఏకం చేయడంలో యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్స్ హైద్రాబాద్‌కు చెందిన డా॥వేముగంటి గీత, మెడికల్ సూపరిండెంట్ అభిషేక్ జె.అరోరా, డీన్ రాహుల్ నారంగ్, డా॥విపిన్ వర్గీస్ తదితరులున్నారు.



## కోర్టు ఆవరణలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు జూనియర్ సివిల్ జడ్జీ వైష్ణవి మహంతి పలు యోగా విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు పాలకూర పాండు, ముటుకుల్లోజు నీరజ, పోలోజు శ్రీలత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ , ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్ తదితరులున్నారు.



## అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి గొప్పది

చౌటుప్పల్, జూన్ 21 ప్రభాతవార్త



అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనందని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ప్రముఖ కవి, రచయిత, గాయకుడు సుద్దాల అశోక్‌తేజలు అన్నారు. చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన కానుగుల సత్యవతి వెంకటయ్యను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలిగా సత్యవతి ఈ ప్రాంతంలో అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మన్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాలగాను రాంమెహన్‌రావు, డి.వెంకటయ్య, మోటె సత్తయ్య, కె.నర్సింహారెడ్డి, నిరంజన్‌రెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేకుంటే చర్యలు తప్పవు

...ఎస్ఐ యాదయ్య

చింతపల్లి,21జూన్,(ప్రభాతవార్త:




నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసు కుంటామని చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య అన్నారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు చింతపల్లి పోలీసులు శుక్రవారం మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో నెంబర్ ప్లేట్స్‌లేకుండా తిరుగుతున్న 11 ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటా మని అన్నారు. ద్విచక్రవాహనాల చోరీలు,తిరిగి వాటిని గ్రామీణ ప్రాంతాలలో విక్రయిస్తున్న కారణంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని 11 మోటార్ సైకిళ్లను సీజ్ చేసి, అట్టి వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చి ,వాహనాలకు నెంబర్ ప్లేట్లను భిగించడం జరిగిందన్నారు. ప్రతి వాహనదారుడు తమ వాహనాలకు ముందు , వెనక సరైన రీతిలో నెంబర్ ప్లేట్‌లు భిగించుకోవాలని తెలిపారు. నెంబర్ ప్లేట్‌లు లేకుండా వాహనాలు నడపడం,స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల్ రైడింగ్,సౌండ్ పొల్యూషన్ వంటివి చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేసి వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నార్కట్‌పల్లి, జూన్ 21 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా నూతన ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ను బాధ్యతలు తీసుకున్న తర్వాత మర్యాద పూర్వకంగా కలిసి పూలగుచ్ఛాన్ని అందించి శుబాకాంక్షలు తెలిపారు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ సార్ రెడ్డి, పురుషోత్వం రెడ్డి, మెట్టు మనోహర్ యాదవ్ తదితరులు.

## తెలంగాణ సిద్ధాంత కర్తకు ఘన నివాళులు

నార్కట్‌పల్లి, జూన్ 21 ప్రభాతవార్త



తెలంగాణ సాధనకు అహర్నిశలు కృషి చేసిన ఆచార్య జయశంకర్ యావత్ తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచిన విధానం విద్యార్ధి లోకానికి ఆదర్శమని అన్నారు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి.శుక్రవారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.తెలంగాణ సాధనలో ఆచార్య జయశంకర్ చూపిన చొరవ, దార్శనికతను విద్యార్ధులకు వివరించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్యల అల్వాల రవి, ఓఎస్డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ డా॥ప్రేమ్‌సాగర్, డా॥మారం వెంకటరమణారెడ్డి, స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ డా॥హరీష్ కుమార్, యోగ గురువు శంకరయ్య, డా॥నీలకంఠం శేఖర్ తదితర అధ్యాపకులు విద్యార్ధులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

....చేనేత కార్మికులు

మునుగోడు,21జూన్,(ప్రభాతవార్త):

చేనేత సొసైటీకి సంబంధించి 20 గుంటల స్థలాన్ని కొంతమంది అక్రమంగా పట్టా చేసుకోగా అట్టి స్థలాన్ని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తిరిగి చేనేత సొసైటీకి ఇప్పించారు.ఇందుకు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మునుగోడు మండలంలోని పొరటికల్, ఊకొండి,పలివాల,మునుగోడు గ్రామాల చేనేత కార్మికులు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత సొసైటీకిగాను జిల్లా కలెక్టర్ 20 గుంటల స్థలాన్ని కేటాయించగా,అట్టి స్థలాన్ని కొంతమంది పాలక వర్గం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని కబ్జా చేశారని,ఈ విషయంపై అధికారులు,ప్రజా ప్రతినిధులకు విన్నవించినా స్పందించలేదని,మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించారన్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులను ఆదేశించగా, కబ్జా చేసుకున్న స్థలాన్ని



తిరిగి సొసైటీకి అప్పజెప్పడం జరిగిందన్నారు.ఇందుకు హర్షం వ్యక్తం చేస్తూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక మండల అధ్యక్షులు చెరుకు సైదులు, మునుగోడు పట్టణ అధ్యక్షులు చిలుకూరు మధు, సింగం కృష్ణ, సింగం గిరి, మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,పరమేశ,అధిక సంఖ్యలో చేనేత కార్మికులు,మహిళలు పాల్గొన్నారు.

# తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలి



...పాల్వాయి శ్రవణ్‌కుమార్

చింతపల్లి,21జూన్,(ప్రభాతవార్త):

రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని వింజమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ధైర్యపురి తండాలోని పత్తి పంటలను పరిశీలించి ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. రైతు భరోసా,కనీస మద్దతు ధరకు అమ్ముకునే అవకాశం, పంటల భీమా,సున్నా వడ్డీ,పెట్టుబడి రాయితీ వంటి ప్రభుత్వ పథకాలు అన్నింటికి ఈ పంట నమోదే మూలం అన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా సర్వే నెంబర్లవారిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. పత్తిలో 4-6 వరసలకు ఒక వరుస కంది పంటను వేసుకోవాలని సూచించారు. ప్రస్తుత తరుణంలో వర్షాభావ పరిస్థితుల వల్ల పత్తి విత్తనాలు నాటవద్దని, రెండు బలమైన వర్షాలు పడిన తరువాతనే నాటుకోవాలని రైతులకు సూచించారు.అనంతరం చింతపల్లి మండల రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ఏర్పాటు చేశారు. రైతులు ప్రతి మంగళవారం ప్రధాన శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా పంటలపై సూచించే సలహాలు,సూచనలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఏ.నరసింహ, ఎస్.మధు,రైతులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడి దిష్టిబొమ్మ దగ్ధం

మునుగోడు,21జూన్,(ప్రభాతవార్త):

జాతీయ స్థాయిలో నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు బాధ్యతవహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని మునుగోడు మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఏఐసిసి పిలుపు మేరకు శుక్రవారం మునుగోడు మండల బ్లాక్,మండల కాంగ్రెస్,మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేసి నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.పరీక్ష ఫలితాలలో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని దీనిపై తక్షణమే కేంద్రం స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,ఎంపిపి



కర్నాటి స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క వెంకన్న, సర్పంచులు జాల వెంకన్న, మిర్యాల వెంకన్న, నకిరేకంటి యాదయ్య,చెల్లేదు ఎంపిటిసి పాలకూరి యాదయ్య, బలం వెంకన్న, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, పందుల భాస్కర్,సాగర్ల లింగస్వామి, ఆరెళ్ల సైదులు,అన్వర్,పందుల శ్రీను,సులేమాన్, గ్రామశాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

చండూరు,21జూన్,(ప్రభాతవార్త):




చండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమాన్ని చండూరు మండల, చండూరు మున్సిపాలిటీ ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఎంపిడివో అనురాధ,మండల ప్రత్యేక అధికారి కె. సురేష్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ వినతులను మండల ప్రజా పరిషత్ చండూరు కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని,నోడల్ అధికారి టీంలో మండల స్థాయి అధికారులు అందరూ ఉంటారని తెలిపారు.

# ప్రతి ఒక్కరికి యోగా అవశ్యం

ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు

కట్టంగూర్,, జూన్ 21 ప్రభాతవార్త



నేటి ఆధునిక యుగంలో ప్రతిఒక్కరికి యోగా, ధ్యానం చేయడం ఎంతో అవశ్యమని కట్టంగూర్ ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కలిమెర, ఎరసానిగూడెం, బొల్లేపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఎంపిడిఓ యోగా ప్రాముఖ్యత, విశిష్టత, యోగా చేయడం వలన కలిగే లాభాలను గురించి వివరించారు. ఈకార్యక్రమంలో కలిమెర పంచాయతీ కార్యదర్శి కర్నాటి సుష్మ, విజయలక్ష్మి, సోని, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా యోగా దినోత్సవం

చండూరు,21జూన్,(ప్రభాతవార్త):




పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డిఎంహెచ్ఓ డాక్టర్ కళ్యాణ చక్రవర్తితో కలిసి చండూరు పిహెచ్‌సి అధికారులు మండల ఆరోగ్యశాఖ స్టాఫ్ నర్సులు వారి ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాదగోని నాగార్జున, యోగా శిక్షకులుగా వ్యవహరించారు. యోగా కార్యక్రమంలో సోమ నరసింహ,కాసాల జనార్ధన్‌రెడ్డి,ముదిగొండ ఆంజనేయులు,పందుల సత్యం గౌడ్,ఆశా కార్యకర్తలు ,కరాటే మాస్టర్లు కారింగు రవి, టైక్వాండో మాస్టర్ నాగిళ్ల రమేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

..మండల ప్రత్యేక అధికారి సక్కుబాయి



**చింతపల్లి,21జూన్,ప్రభాతవార్త):** మండల ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం అని మండల ప్రత్యేక అధికారి సక్కుబాయి అన్నారు.చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజా వాణి కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి చింత పల్లి మండల ప్రజలందరూ తమ ఫిర్యాదులను,ఫిర్యాదులకు సంబంధించిన సరైన ధృవపత్రాలను ప్రజావాణికి తీసుకురావాలని తెలిపారు. ప్రజావాణికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. అదేవిధంగా దొడకొండ్ల గ్రామ పంచాయతీ వీటి నగర్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేశారు.అంతర్జాతీయ యోగా డే సందర్భంగా యోగా చేశారు.గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయకుమార్, ఎంపిడివో సుజాత, ఎంపిఓ,మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లపై కేసు నమోదు

..నగదు,ద్విచక్రవాహనాలు సీజ్

చండూరు రూరల్,21జూన్,(ప్రభాతవార్త):

చండూరు మండలంలోని బంగారిగడ్డ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 8మంది పేకాటరాయుళ్లను పట్టుకుని కేసు నమోదు చేసి,వారి వద్దనుండి నగదు,బైక్‌లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ సురేష్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ శివారులో నల్లరాజు అంజయ్య భూమి వద్ద గుడిసెలో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం ఎస్ఐ సురేష్‌కుమార్ పోలీస్ సిబ్బంది ఉపేంద్రాచారి, సురేష్,ఆనందరెడ్డి, నరేందర్‌లతో కలిసి గ్రామ శివారులోని నల్లరాజు అంజయ్య భూమిలో గుడిసె వద్దకు వెళ్లగా, అక్కడ నల్లరాజు అంజయ్య,కోనరెడ్డి జీవన్ కుమార్,ఇరిగి నగేష్, మేడిపల్లి భిక్షం,బోడ అంజయ్య,ఆది రాజు,మాదగోని రాజు, పాలెం స్వామిలు పేకాట ఆడుతుండగా, వారిని పట్టుకుని వారి వద్దనుండి రూ.2980 నగదు,6 సెల్ ఫోన్‌లు,8 బైక్‌లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి,వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్‌కుమార్ తెలిపారు.

# శరీరాన్ని, మనస్సును ఏకం చేసే యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



***చిట్యాల రూరల్, జూన్ 21, ప్రభాతవార్త:***
శరీరాన్ని, మనస్సును ఏకం చేసి, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందేందుకు యోగా ఎంతగానో దోహదం చేస్తుందని ఎంపిడివో ఎస్.పి జయలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలతో, ఉరుమడ్ల, గుండ్రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేర్వేరుగా జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమాలకు హాజరైన వారితో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు, శిక్షకుడు ఆచార్య బాలకృష్ణ, యోగాసనాలు వేయించి, భ్రసిక, మెడిటేషన్, ప్రాణాయామం, సూర్య నమస్కారాల సాధన చేయించి, యోగా ప్రాముఖ్యతను వివరించారు. రవిశంకర్ గురూజీ కనుగొన్న సుదర్శన క్రియను ప్రతినిత్యం సాధన చేయడం వల్ల మనలోని ఒత్తిడిని దూరం చేసి ఉల్లాస వంతమైన జీవితాన్ని గడప వచ్చన్నారు. ఈ కోర్సు తో మనలోని ఒత్తిడిని పారద్రోలి ఆచరణాత్మక చర్యలకు వీలు కల్పిస్తూ మన ఆరోగ్యాన్ని, జీవశక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. ఉరుమడ్లలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన యోగా కార్య క్రమంలో ఎంపిడివో జయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ యోగా చేయడం వలన శరీరాన్ని ఉత్సాహంగా ఉంచడంతో పాటుగా ప్రాణాయామం, ధ్యానం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. ఋషులకు తమకు ప్రసాదించిన గొప్ప వరమే యోగా అని, శరీర భాగాల కదలికతో ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగపడే మందు యోగా మాత్రమేనని పేర్కొన్నారు. అనంతరం యోగా శిక్షకులను ఆమె ఘనంగ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు కొండకింది అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఎం. కృష్ణయ్య, సిద్ధి వీరసోమయ్య, ఏపివో శ్రీలత, నాయకులు కోనేటి యాదగిరి, పోలగోని స్వామి, చెరుకు సైదులు, లింగయ్య, మేడబోయిన శ్రీను, కురుపాటి లింగయ్య, బోయ స్వామి, గంగాపురం వెంకన్న, గుత్తా రవీందర్‌రెడ్డి, బొడ్డు శ్రీను, పట్ల జనార్థన్, మర్రి రమేష్, సత్యనారాయణ, దినేష్, శ్రీను, స్వామి, అధికారులు, ఉపాధి హామీ కూలీలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాతోనే ప్రపంచ మానవాళికి సంపూర్ణ ఆరోగ్యం



ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్

***చిట్యాల రూరల్, జూన్ 21, ప్రభాతవార్త:***
యోగాతోనే ప్రపంచ మానవాళికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మానసిక ప్రశాంతత, చక్కని ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు ప్రతినిత్యం ప్రాణాయామం, యోగాసనాలు చేయాలని ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యా మందిర్ పాఠశాలలో విద్యార్థులు యోగా ఆసనాలు, సూర్య నమస్కారాలతో పాటు విన్యాసాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ యోగా సాధన ద్వారా ఆరోగ్యవంతులుగా జీవనం సాగించవచ్చని శాస్త్రాలు సైతం చెబుతున్నాయని, సమాజంలో యోగా పట్ల ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 21న దేశ వ్యాప్తంగా ఉత్సాహంగా యోగా దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా యోగా ఆసనాలు చేయవచ్చని మనిషిలో ఏకాగ్రతతో పాటు మానసిక ప్రశాంతత, ఆరోగ్యవంతమైన జీవనంతో పాటు వివిధ రకాల రుగ్మతలను కూడా దూరం చేయవచ్చని అన్నారు. శారీరాన్ని అదుపులో ఉంచుకోవడానికి ప్రాణాయామం ఎంతోగానో ఉపయోగపడుతుందని అన్నారు. మనస్సును స్థిరపరుచకొని ఇంద్రియాలను అదుపులో ఉంచుకునేందుకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, రాజేశ్వరి, నరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు యోగా దోహదం

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి

**చిట్యాల రూరల్, జూన్ 21, ప్రభాతవార్త:** ప్రతీ ఒక్కరిలోనూ మానసిక ప్రశాంతత పెంచేందుకు యోగా దోహదపడుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చిట్యాల మండల వట్టిమర్తి గ్రామంలోని అమృత్ సరోవర్ టాంక్ వద్ద ఆయన జెడ్పి డిప్యూటీ సీఈఓ లక్ష్మి నరసింహారావు, ఎంపిడివో జయలక్ష్మి, పలువురు అధికారులు, ఉద్యోగులు, ఉపాధి హామీ కూలీలతో కలిసి యోగాసనాలు, సూర్య నమస్కారాలు నేర్పించి, దైనందిన జీవితంలో యోగా యొక్క ప్రాధాన్యత, ఆవశ్యకతను తెలిపి యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు



నిర్ణీత సమయంలో యోగా ఆసనములు వేయడం వల్ల మన ఆత్మ శరీరంతో మమేకమై ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపివో, ఈసి, టిఏ, ఎఫ్ఏ, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**చిట్యాల, జూన్ 21, ప్రభాతవార్త:** చిట్యాల మున్సిపాలిటీలోని అయ్యప్ప వాకింగ్ బ్యాచ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు కమ్మంపాటి నరసింహ, ప్రధాన కార్యదర్శి మారగోని రమేష్, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, కోనేటి ఎల్లయ్య, చొల్లేటి రవీందర్, పల్లెమోని నరసింహ, అయితరాజు లింగయ్య, బొడ్డుపల్లి చంద్రశేఖర్, శిలివేరు సునీల్, గండూరి జగన్ తదితరులు ఉన్నారు.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

***చిట్యాల, జూన్ 21, ప్రభాతవార్త:***



యోగా డే సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు హాజరై విద్యార్థులకు యోగా, మెడిటేషన్ పై ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థులచే పలు ఆసనాలను వేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జి. మాధవి, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం

***కేతేపల్లి, జూన్ 21, ప్రభాతవార్త:***
ఇకపై నుండి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కేతేపల్లి నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించేదని దాని వలన ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని ఇక నుండి ప్రతి సోమవారం గ్రీవెన్స్ సెల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని, ప్రజల నుండి ఆర్థిక స్వీకరించి రశీదు ఇస్తామని తెలిపారు. ఇట్టి ధరఖాస్తులను 15 రోజులలో పరిష్కారం చేస్తామని వివరించారు. ధరఖాస్తుదారుడు వచ్చేటప్పుడు తమ సమస్యలకు సంబంధించిన ఆధారాలు అనగా ఆధార్‌కార్డు, పట్టాదారు పాసు పుస్తకము, ఆహార భద్రత కార్డు, జాబ్ కార్డు, పింఛన్ పుస్తకము, వగైరా వంటి ఆధారాలు తీసుకురాగలరని తెలిపారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తహశీల్దార్, ఎంపిడివో, ఎంపిఓ, అగ్రికల్చర్ అధికారి, ఎంఈవో, ఏపిఓ, ఏఈ పిఆర్, ఏఈ మిషన్ భగీరథ, ఏఈ ట్రాన్స్‌కో, ఏఈ ఇరిగేషన్, ఏపిఎం మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటారని ఎంపిడివో శ్రీనివాస్‌రావు తెలిపారు.

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా చినేని జానయ్య

***కేతేపల్లి, జూన్ 21, ప్రభాతవార్త:***



భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా చినేని జానయ్యను బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతి కిరణ్ నియమించారు. చినేని జానయ్య బిజెపి సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమైన, నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తారని సహచర కార్యకర్తలు, పార్టీ కమిటిలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని ముఖ్యమంగా రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా పటిష్టపరిచి అన్ని వర్గాలలో మరింత విస్తరించడానికి కృషి చేస్తారని ఆశిస్తూ బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా చినేని జానయ్య మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ బతోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

గరిషె వెంకటేశం



**చిట్యాల రూరల్, జూన్ 21, ప్రభాతవార్త:** యోగా సాధన చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రిన్సిపాల్ గరిషె వెంకటేశం అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని వికాస్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థులతో మెడిటేషన్, యోగాసనాలు సాధన చేయించి ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేయాలని, యోగాతో అనారోగ్య సమస్యలు తొలగిపోయి శ్వాస, గుండె సంబంధిత అవయవాలు చక్కగా పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల సమస్యలపై అప్రమత్తంగా వ్యవహరించాలి

## జిల్లా ఎస్‌పి శరత్‌చంద్రపవార్



**మిర్యాలగూడ, జూన్ 21 ప్రభాతవార్త :** సమాజంలో ప్రజాజీవనానికి ఎలాంటి అటంకం కలుగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయడంతో పాటు అ సాంఘీక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీస్ అధికారి శరత్ చంద్రపవార్ అన్నారు. నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అయన సాధారణ తనిఖీల్లో భాగంగా తిప్పర్తి, మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని మాడ్గులపల్లి, వేములపల్లి, మిర్యాలగూడ ఒకటి, రెండవ పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని పరిసరాలు, పరిస్థితులను అడిగి తెలుసుకోవడంతో పాటు, పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులు, క్రైమ్‌రేట్, శాంతిభద్రతల పరిరక్షణ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమస్యలపై పోలీస్ స్టేషన్‌కి వచ్చే అర్జీదారులతో మర్యాదపూర్వకంగా, గౌరవంగా మసలుకోవాలని, ప్రజా భాగస్వామ్యంతో ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని పాటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యలకు కారకులైన వారిని గుర్తించి వారిపై అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు ప్రజలను చైతన్య పర్చాలన్నారు. నేర నియంత్రణకు దర్యాప్తు చర్యలు చేపట్టాలన్నారు. అసాంఘీక శక్తుల పట్ల అప్రమత్తతో వ్యవహరించి, నిషేదిత పొగాకు ఉత్పత్తులు, మత్తు పదార్థాల వినియోగం విక్రయాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ పోలీస్ అధికారి రాజశేఖర్‌రాజు, స్పెషల్ బ్రాంచి సిఐ రాఘవరావు, శాలిగౌరారం, మిర్యాలగూడ రూరల్, ఒన్‌టౌన్, టూటౌన్ సిఐలు శ్రీనివాస్‌రెడ్డి, వీరబాబు, సుధాకర్, నాగార్జున, ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ జెండాగే హనుమంత్









**రాజాపేట ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జండగే హనుమంత్ శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా మల్లగూడెం ప్రాథమిక పాఠశాల, పారుపల్లి ఉన్నత పాఠశాలలో చేసిన పనులను తనిఖీ చేశారు. ఇంకా చేయవలసిన బాలన్స్ పనులను త్వరగా చేయవలసిందిగా ప్రదానోపాధ్యాయులను ఆదేశించారు. తాగునీటి వసతి టాయిలెట్ల రిపేర్లు, ఎలక్ట్రిసిటీ పనులు, మైనర్ రిపేర్లను పరిశీలించారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పాము కుంట గ్రామం నర్సరీలో మొక్కల పెంపకం పరిశీలించి రాబోయే రోజుల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి, గృహ అవసరాలకు సంబంధించిన మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగవేణి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, ఎంపీఓ దినకర్, పంచాయతీ కార్యదర్శులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. తరగతి గదులలో విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలల ఆవరణలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# యోగాతో పరిపూర్ణమైన ఆరోగ్యం

## జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జీ ఫర్విన్ కౌసర్

**తుంగతుర్తి, జూన్ 21 ప్రభాతవార్త:** దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరికి యోగా అవసరమని దీంతో సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందగలుగుతారని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ ఫార్విన్ కౌసర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు కొన్ని యోగాసనాలు చేసినట్లయితే శరీరం దృడత్వంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని ప్రతి ఒక్కరు విధిగా యోగాసనాలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు సుభాషిని, స్థానిక అడ్వకేట్ తాళ్లపల్లి సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.




# తహసీల్దార్, సీనియర్ అసిస్టెంట్ తీర్లపై కలెక్టర్ ఆగ్రహం

## వార్త ప్రభావం



ధరణి పెండింగ్ ఫైల్స్ వెంటనే క్లియర్ చేయాలని ఫిర్యాదులపై స్పందించాలని ఆదేశం



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేటలోని తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జండగే హనుమంత ఆకస్మికంగా సందర్శించారు. వార్త దినపత్రికలో ప్రచురితమైన వార్తకు ఆయన స్పందించారు. ధరణి ఫైల్స్‌ను పరిశీలించారు. కార్యాలయ రికార్డులను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్‌ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ సందర్శన సమయంలో తహసిల్దార్ దామోదర్ గైర్హాజరయ్యారు. తహసిల్దార్ పనితీరు, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ధరణి ఫైల్స్‌ను వెంటనే క్లియర్ చేయాలని, మండలంలో ఆక్రమణకు గురైతున్న కుంట చెరువుల స్థలాలను వెంటనే తనిఖీ చేసి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. కలెక్టర్ సందర్శన సమయంలో నాయక్ తహసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్ఐ సలీం, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, ఇతర ఉద్యోగులు ఉన్నారు.

# దొంగతనానికి పాల్పడిన దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగింత

## రూ.80 వేల నగదు, రెండు తులాల బంగారం చోరీ





**నేరేడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త :** నేరేడుచర పట్టణంలోని శివాలయం రహదారిలోని ఒక గృహంలో దొంగతనానికి పాల్పడుతుండగా ఇంటి యజమాని దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించిన సంఘటన శుక్రవారం జరిగింది. ఇంటి యజమాని బాదితుడు భూపాల్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నేరేడుచర్ల పట్టణంలోని శివాలయంలో బైపాస్ రోడ్డులో యలంచెర్వు భూపాల్‌రెడ్డి, భార్య నాగలక్ష్మిలు ఇంటికి తాళం వేసి పాలకీడు గ్రామంలో పొలం పనులకు వెళ్లారు. ఇంట్లో ఎవరు లేకపోవడంతో మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేటకు చెందిన గొల్ల మహేష్, పవన్, గుంటూరు జిల్లా కారంపూడికి చెందిన బాబావలిలు ముగ్గురు కలిసి తాళం వేసిన భూపాల్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు. ఇద్దరు బయట ఉండగా మహేష్ ఇంటి తాళం పగులగొట్టి లోపలకు వెళ్లాడు. పరిసరాలను గమనించిన మిగిలిన ఇద్దరు లోనికి వెళ్లి ముగ్గురు కలిసి బీరువా తెరిచి అందులో ఉన్న రూ.80 వేల నగదు, రెండు తులాల విలువగల మూడు బంగారు ఉంగరాలు, దిద్దులు 2 జతలు, ముక్కుపుడకలు దొంగిలించారు.ఇంతలోనే ఇంటి యజమాని భూపాల్‌రెడ్డి నాగలక్ష్మిలు రావడంతో ఇద్దరు పారిపోగా మహేష్‌ను పట్టుకున్నారు. పరిసర ప్రాంతాల వారు వచ్చి అతన్ని చెట్టుకు కట్టి వేసి పోలీస్‌లకు సమాచారం ఇచ్చారు. భూపాల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీంద్రనాయక్ తెలిపారు.

# మానసిక ప్రశాంతతత కోసం యోగ

## -ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలి

*మిర్యాలగూడ, జూన్ 21 ప్రభాతవార్త*

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాక్లబ్ మిర్యాలగూడ అధ్వర్యంలో ఘనంగా వేడుక నిర్వహించి యోగ ప్రదర్శనచేశారు. యోగా సాధకులు ఎక్కువ కావాలని అందరూ యోగ వైపు ప్రయాణం చేసే విధంగా అరోగ్య కాపాడుకొని నిరంతరం యోగ సాధన చేసే విధంగా ప్రజలందరినీ మేలుకొల్పే విధంగా ప్రయత్నం చేస్తూ దాంట్లో భాగంగా ఊరేగింపు నిర్వహించారు. స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపు గ్రౌండ్ నుండి బయలుదేరి రాజీవ్ చౌక్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన గురూజీ చీదెళ్ల వెంకటేశ్వర్లు, కోల సైదులుముదిరాజ్, కంచర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, లింగయ్య, గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావులపెంటలో అంతర్జాతీయయోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల చేత యోగాసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూక్యా లక్ష్మణ్‌నాయక్, ఉపాధ్యాయులు జగన్మోహన్, అమరేందర్‌రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్‌కుమార్, చైతన్యలత, నిర్మల, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జయశంకర్ సార్ వర్ధంతి, యోగా దినోత్సవాన్ని పట్టణంలోని బకాల్వాడి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి అధ్వర్యంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంతర్జాతీయ యోగాపై విద్యార్థులందరికి పిడి సైదులు,



ఏడుకొండలు విద్యార్థుల మానసిక ప్రశాంతత కోసం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ లిటరసీక్లబ్ ఇంచార్జి కస్తూరి ప్రభాకర్, ఉపాధ్యాయులు మధుసూదన్, రహీం, ఉమాశంకర్, అనిల్, అనిత, సైదమ్మ, సైదులు, పద్మావతి, ఝాన్సీ, రమణమ్మ, లక్ష్మణ్, సరోజా, పద్మజ శ్రీనివాస్‌రావు, వెంకట్‌డెడ్డి తదితరులుపాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం రాయినిపాలెంలోని చెరువు దగ్గర ఉపాధి హామీ కూలీలతో పాటు ఎంపిడిఓ శేషగిరిశర్మ, పంచాయతీ కార్యదర్శి,టెక్నికల్ అసిస్టెంట్ పురుషోత్తం, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్యంలు యోగా అసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ యోగా వ్యాయామంతో శరీరందృడంగా అవుతుందని, సంపూర్ణ అరోగ్యం ఉంటుందని, ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి ఎం.పి.పి.ఎస్ పాఠశాలలోశుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు దైనందిన జీవితంలో యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించినట్లుపాఠశాల ప్రధానోపాధ్యాయులు మారోజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జిల్లోజు వెంకటేశ్వర్లు, నాగవెల్లి ఉపేందర్, బండారు రేణుకతదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్‌సార్‌కు ఘన నివాళులు

## - విజేత కళాశాల ప్రిన్సిపల్ ధనుంజయ

*మిర్యాలగూడ, జూన్ 21 ప్రభాతవార్త*

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రత్యేక రాష్ట్ర స్వప్నికుడు ప్రొఫెసర్ జయశంకర్‌సార్, తెలంగాణ ఉద్యమాల పాటల ప్రవాహం గూడ అంజన్న అని విజేతడిగ్రీకళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ అన్నారు. స్థానిక విజేత కళాశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్, గూడ అంజన్నల వర్థంతిని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ కోసం నిరంతరం అలోచించిన, పనిచేసిన శక్తి ప్రొఫెసర్ జయశంక్‌సార్, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కోసం తన జీవితాన్ని ధారపోసి తెలంగాణ ఉద్యమజ్యోతిని వెలిగించిన విద్యావంతుడు, మహామేధావి,విలువలు కలిగిన రాజనీతిని పాటించిన వారన్నారు. తెలంగాణ సమస్యలపై లోతుగా అధ్యయనం చేసి,



జనానికి అర్థమయ్యే భాషలో వివరించారన్నారు. తెలంగాణఉద్యమం పాటల ప్రవాహం గూడ అంజన్న ఊరు మనదిరా వాడ మనదిరా అంటూ గొంతెత్తిన గూడ అంజన్న ఉద్యమ చైతన్యాన్ని అణువణువునా నింపుకొని తెలంగాణ అర్థి కోసం తండ్లాడాడు. వారిద్దరి స్ఫూర్తితో అశయ సాధనలో మే ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ ప్రిన్సిపల్ బాలకృష్ణ, చారి, మధు, నాగయ్య, హరి, దుర్గయ్య, రాజారాం, జ్యోతి, సంధ్య, రమేష్, ప్రవీణ్,బాలాజీ, చారి, ప్రసన్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

# ఘనంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు

*మేళ్లచెరువు జూన్ 21 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో అమ్మవారి సన్నిదిన, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మిదేవి అమ్మవారి సన్నిదిన శుక్రవారం సందర్భంగా అమ్మవార్లకు సామూహిక కుంకుమార్చనలు, పారాయణ ములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్ర మాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచా ర్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి

*మిర్యాలగూడ, జూన్ 21 ప్రభాతవార్త*



ప్రైవేట్ కళాశాలల సమస్యల పరిష్కారానికి అచార్య కోదండరామ్ చొరవ చూపాలని మిర్యాలగూడ పట్టణంలోని విజేత కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ అన్నారు. ఈ మేరకు శుక్రవారం హైద్రాబాద్‌లోని ప్రొఫెసర్ కోదండరామ్‌ని మర్యాదపూర్వకంగా కలిసినట్లు అయన పేర్కొన్నారు. సకాలంలో ఫీజురీయంబర్స్‌మెంట్ అందక ఇబ్బందులుపడుతున్నట్లు పేర్కొన్నారు. అయన వెంట పారామెడికల్ ప్రిన్సిపల్ బాలకృష్ణ, చారి, మధు, నాగయ్య, హరి, దుర్గయ్యలున్నారు.

# రైస్ మిల్లుల్లో కాలుష్య నియంత్రణ అధికారుల తనిఖీలు

*మిర్యాలగూడ, జూన్ 21 ప్రభాతవార్త*



ఎటువంటి పర్మిషన్లు లేకుండా అదనపు బాయిలర్ల నిర్మాణం, రైస్‌మిల్లుల అవరణలో గ్రీనరీ లేకపోవడం, ధాన్యాన్ని రైస్‌గా మార్చే ప్రక్రియలో భాగంగా వెలువడే పొల్యూషన్ నియంత్రణకు రైస్‌మిల్లర్లు చర్యలు తీసుకోవడం లేదని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామస్తులు కాలుష్యంతోఇబ్బందులు పడుతున్నారని అరోపిస్తూ గ్రామానికి చెందిన గువ్వల సైదులు జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం నల్లగొండ జిల్లాపొల్యూషన్ బోర్డు అధికారులు యాద్గార్‌పల్లి గ్రామ పరిధిలోని 25 రైస్‌మిల్లులు, మూడు సాల్వెంట్ మిల్లుల్లో కాలుష్య నియంత్రణ పద్ధతులు పాటించడం లేదన్న ఫిర్యాదులపైతనిఖీలు చేపట్టారు. సుమారు రెండు గంటల పాటు రైస్‌మిల్లులను తనిఖీ చేసి కాలుష్య నియంత్రణకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, నిబంధనలకు విరుద్ధంగానడుస్తున్న రైస్‌మిల్లుల గుర్తింపు, ఇతర అంశాలను పరిశీలించారు. అనంతరం సేకరించిన వివరాలను ఎన్‌హెచ్‌అర్‌సికి నివేదిక అందించనున్నట్లు అధికారులు తెలిపారు. తనిఖీల్లో పర్యావరణ శాస్త్రవేత్తలు పురుషోత్తంరెడ్డి, రామకృష్ణ, పొల్యూషన్‌బోర్డు ఇంజనీర్లు శంకర్, సజీనాబేగంలున్నారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ, జూన్ 21 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెడుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని విజయవంతంచేసేందుకు మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ, మండల ప్రత్యేకాధికారి జూలకంటి వెంకట్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలస్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన సమావేశంలోవారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనతో పాటు ప్రతి సోమవారం ఉదయం 10:30గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించే అర్జీలకు అవసరమైన దృవపత్రాలను జత చేయాలన్నారు. వితంతు పెన్షన్ కొరకు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, వికలాంగుల పెన్షన్ కొరకు సదరం సర్టిఫికెట్, ధరణి సమస్యల పరిష్కారం కొరతకు పట్టాదారు పాస్‌పుస్తకంతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను జతపర్చాలన్నారు. అర్జీదారులు విధిగా తమ ఓటర్‌కార్డు, అధార్‌కార్డు, రేషన్‌కార్డు ఫోన్‌నెంబర్లు అందజేయాలన్నారు. 57 ఏళ్ల/ నిండిన వారు అవసరమైన ధ్రువపత్రాలతో వృద్ధాప్య పెన్షన్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు.

# ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## - అర్డీవో శ్రీనివాసరావు

*తిరుమలగిరి సాగర్, జూన్ 21, ప్రభాతవార్త:*



పెండింగ్‌లో ఉన్న ధరణజ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మిర్యాలగూడ అర్డీవో జి. శ్రీనివాసరావు రెవెన్యూ సిబ్బందికి సూచించారు. శుక్రవారం తిరుమలగిరి సాగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అన్ని రకాల రికార్డులను అర్డీవో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అర్డీవో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. అయన వెంట నిడమనూరు తహసీల్దార్ కృష్ణయ్య, డిప్యూటీ తహసీల్దార్ నాగమణి, గిర్దావర్ లక్ష్మికాంత్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్, ఎండిఆర్ పాఠశాల, ఎస్ఆర్ఎం బ్రైట్ బీస్ పాఠశాలలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలలోని విద్యార్థులు యోగాసనాలు వేశారు. అనంతరం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ యో గా వలన ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. పిల్లలు ప్రతిరోజు యోగా చేయడం వలన మంచి జ్ఞాపకశక్తితోపాటు రోగనిరోధక శక్తి కూడా పెరుగుతు ందన్నారు. నేటి ఆధునిక సమాజంలో మానవాళికి వివిధ రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతునా న్నయని, నిత్యం యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటా రని పేర్కొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఎస్‌వీస్పీ క్యాంప్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ జయప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో యోగాసనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా సాధన చేయడం వలన ఏకాగ్రత పెరుగుతుంద ని, రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, శారీరకంగా, మానసికంగా ప్రశాంతతకు తోడ్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరు రోజు యోగా చేయడం ఆరోగ్యానికి మంచిదన్నా రు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు, డీన్ ప్రేమ్‌సాగర్, పిఈటి నవీన్‌కుమార్, ఎండిఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ భూపా ల్‌రెడ్డి, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, ఏలూరి రాంబాబు, గుండా శ్రీనివాసరావు, నర్సయ్య, రామారావు, యాదగిరి, మధు తదితరులు పాల్గొన్నారు.




# జయశంకర్ సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 21 ప్రభాతవార్త

తెలంగాణ రా ష్ట్ర సాధన లక్ష్యంగా అవిశ్రాంత పోరాటం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని హుజూర్‌నగర్ నియోజకవర్గ బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బిసిభవన్‌లో బిసిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధూళిపాల శ్రీనివాస్ మాటా ్లడుతూజయశంకర్ సార్ చూపిన మార్గంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందని, ఆయన ఆశయాలకనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తూ రా ష్ట్రా న్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, గద్దం అంజియాదవ్, చీకూరి నర్సింహారావు, కొట్టు శేఖర్, మేకల వెంకటేశ్వర్లు, దుగ్గివర్మ తదితరులు పాల్గొన్నారు.



# కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దందాను అరికట్టాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో శు క్రవారం పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలిసి అధిక ఫీజులు వసూలు చేయొద్దని, పుస్తకాలు, ఇతర మెటీరియల్స్ అమ్మవద్దని డిమాండ్లతో కూడిన నోటీస్‌లను వారికి అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్ మాట్లాడుతూ స్థానిక ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలను ఇష్టం వచ్చినట్లుగా అడ్మిషన్ ఫీజు రూ.2 వేల నుంచి రూ.3 వేలు వసూలు చేస్తూ ఎ లాంటి రశీదు ఇవ్వడం లేదన్నారు. అదేవిధంగా ఎల్‌కెజి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నోటుబుక్స్ పేరిట రూ.8 వేల నుండి రూ.9 వేలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. స్కూల్‌బస్సులకు ఫిట్‌నెస్ లేవని, బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కొన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సరైన విద్యార్హత లేకపోయినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు బాత్‌రూంలు, ప్లే గ్రౌండ్ సౌకర్యాలు కూడా లేవన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాలలను తనిఖీచేసి అ క్రమ ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు, తుమ్మ సతీష్, గోపి, అబ్రహం, ఆదినారాయణ, నరేష్, ప్రేమ్, రాజు, చారి తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై విద్యార్థినిలకు అవగాహన

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థినిలకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌లతోపాటు పలు అంశాలపై హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ వాడకాలు పెరిగిన తర్వాత సైబర్‌మోసాలు కూడా పెరిగాయని, జాగ్రత్త పాటించకుంటే బ్యాంక్ అకౌంట్‌లో ఉన్న నగదు సైబర్ టెక్నాలజీతో తస్కరిస్తారని తెలిపారు. అనుమానిత లింకులు, మెసేజ్‌లు ఓపెన్ చేయకూడదని, బ్యాంకు సిబ్బంది పేరుతో మోసగాళ్లు ఫోన్ చేసి ఓటిపి అడిగితే చెప్పవద్దన్నారు. ఈవ్ టీజింగ్,. ర్యాగింగ్‌కు ఎవరైనా పాల్పడినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని రక్షణ కల్పిస్తామన్నారు. రహదారులపై ప్రయాణించేటపుడు ట్రాఫిక్ నిబంధనలు అనుసరించి వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమేష్, పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.



## యోగాతో శారీరక, మానసిక శ్రేయస్సు

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 21 ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం హుజూర్‌నగర్ మండలవ్యాప్తంగా ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాల్లో ఆరోగ్య కేంద్ర సిబ్బంది గర్భిణీలకు, రోగులకు, ప్రజలకు యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని లింగగిరి పిహెచ్‌సిలో మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత రోగులకు యోగాపై అవగాహన కల్పించి యోగాసనాలు నేర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శారీరక , మానసిక ఆరోగ్యాన్ని పెంచే విశ్వసనీయ సాధనంగా యోగా పని చేస్తుందన్నారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల శారీరక రుగ్మతలు దరిచేరవన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం 2024 మహిళ సాధికారత కోసం యోగా అనే థీమ్ ద్వారా మహిళలు సంతోషకరమైన జీవితాన్ని గడపడానికి ప్రేరేపించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో గజగంటి ప్రభాకర్, సూపర్‌వైజర్ సిహెచ్.పద్మ, సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధన జీవితంలో భాగంగా అలవర్చుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 21 ప్రభాతవార్త




విద్యార్థులు చదువుతోపాటు యోగా సాధన కూడా జీవితంలో భాగంగా అలవర్చుకోవాలని పెరల్ ఇనిఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ డిసి.ప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపాల్ మురుగన్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పెరల్ ఇనిఫినిటీ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు యోగాసనాలు వేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి.ప్రకాశ్ మాట్లాడుతూ యోగా అనేది మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే ఒక సాధనం అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు యోగాసనాలు వేయడం ద్వారా మెదడు చురుకుదనం పెరిగి చదువులో రాణించి వారి లక్ష్యసాధనకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్వెల్ ఆర్ట్స్ టీచర్ నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిడిని జయించవచ్చు

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 21 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు యోగాసనాలు చేయడం వలన మానసిక ప్రశాంతత చేకూరడంతోపాటు మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక న్యాయస్థాన ప్రాంగణంలో న్యాయవాదులు యోగా చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల శరీరం దృఢంగా తయారవుతుందని, అవయవా లన్నీ ఎటువంటి అస్వస్థతకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో తాటి విజయభాస్కర్‌రెడ్డి, సైదానాయక్, జబార్, రవికుమార్, మాధవి,సరస్వతి, రమాదేవి, రవినాయక్, ఎం.ఎస్.రాఘవరావు, చక్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## యోగ శిక్షణతో ఆరోగ్యం , గెల్లి సతీష్

*గరిడేపల్లి, జూన్ 21 ప్రభాతవార్త*






ప్రజల ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని గరిడేపల్లి వాసవిక్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్‌కుమార్ అన్నారు.యోగా డే సందర్భంగా శుక్రవారం యోగ శిక్షణా శిభిరంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతు రోజురోజుకు మారుతున్న ప్రజల అవసరాలు పనుల వత్తిడి, కల్తీ అహారాలతో ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయన్నారు. వయస్సు తో సంబంధంలేకుండ ప్రతి ఒక్కరు యోగాకు అలవాటు కావాలని కోరారు. యోగాతో వివిధ రకాల రోగాల నుంచి ఉపశమనం కలుగటమే కాకుండ మానసికవత్తిడి నుంచి బయటపడవచ్చన్నారు. ప్రధానంగా వ్యాపారాలు చేసేవారు, ఉద్యోగులు, ఒకే స్థలం వద్ద శ్రమ లేకుండా ఎక్కువసేపు కూర్చుని ఉండేవారు యోగా అలవాటు చేసుకోవాలని కోరారు. ఇక బిపి, షుగర్ తదితర సమస్యలతో పాటు మానసిక రుగ్మతలతో ఇబ్బందులు పడుతున్నవారు యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థలు యోగా శిక్షణ తరగతులను నిర్వహించే వారికి తగిన సహకారం అందించాలని కోరారు. రోజు కనీసం 30 నిమిషాలు యోగాకు కెటాయిస్తే వారి ఆరోగ్యం చాలావరకు పదిలంగా ఉండే అవకాశం ఉంటుందని యోగా నిపుణులు చెబుతున్న విషయాలను ప్రతి ఒక్కరు గుర్తుచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గరిడేపల్లి వాసవిక్లబ్ జోన్ ఛైర్మన్ కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, వాసవిక్లబ్ ప్రధాన కార్యదర్శి, సుధా బ్యాంక్ హుజుర్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ ఇలింద్ర సురేష్,వనితాక్లబ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ధనమ్మ,ప్రధాన కార్యదర్శి కల్పన, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు గెల్లి పుష్పలతతో పాటు పలువురు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లూర్ జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ సభను వియవంతం చేయండి

### బెల్లంకొండ వెంకటేశ్వర్లు

*పెన్‌పహాడ్,20జూన్,ప్రభాతవార్త:*



కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజి అధ్యక్షులు తొట్ల మల్లూర్ జీవత చరిత్ర పుస్తక ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ నెల 23న నూతనకల్ మండల కేంద్రంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగే ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.తోట్ల మల్లూర్ చేసిన త్యాగాల ఫలితమే నేడు గీత కార్మికులు అనుభవిస్తున్న మేలైన సౌకర్యాలన్నారు. గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన ఆయన జీవిత పుస్తకా విష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని భిక్షం,తుమ్మల సైదయ్య,జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్, పులుసు సత్యం, శిగ వెంకన్న, శిగ శ్రీను,పనస భద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మెటా లిక్విడ్ డిఏపితో రైతుకు అధిక దిగుబడి

### మెటా లిక్విడ్ డిఏపితో రైతుకు అధిక దిగుబడి

*నూతనకల్,21జూన్,ప్రభాతవార్త:*



మెటా లిక్విడ్ డిఏపితో రైతులు అధిక దిగుబడి పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి మురళిబాబు, కోరమండల్ మన గ్రోమోర్ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ రాజు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్‌లో రైతులు మొక్కలకు వేసే డిఏపి పిండికి బదులుగా లిక్విడ్ డిఏపిని లాంచింగ్ చేసి మాట్లాడారు. ఒక లీటర్ లిక్విడ్ డిఏపి 2 ఎకరాలలో ఉపయోగించవచ్చని ,రైతులకు ఇది ఎంతో ఉపయోగకరమైందని ,విత్తనం నాటిన 20 నుండి 25 రోజుల తరువాత నేలలో తేమ ఉన్నా లేదా వర్షం పడిన తరువాత అడుగు పిండి వేస్తామని,ఇలా చేయడం వల్ల మొక్కకు సరైన పోషకాలు అందక మొక్కలో పెరుగుదల లేక పూత సరిగా రాక దిగుబడి తగ్గుతుందని ఇలాంటి పరిస్థితులనుండి రైతులు బయటపడటం కోసం కోరమండల్ మన గ్రోమోర్ వారు మెటా లిక్విడ్ డిఏపిని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిఆపరు. ఈ లిక్విడ్‌ని మొక్కనాటిన 20నుండి 25 రోజులలోపు ఎకరానికి 500ఎంఎల్ స్ప్రే చేసినట్లయితే యూరియా,భాస్వరం లోపం సవరించబడి పంటలో అధిక దిగుబడి వచ్చి రైతుకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా మార్కెటింగ్ మేనేజర్ తిరుపతిరెడ్డి,మన గ్రోమోర్ మేనేజర్ చిరంజీవి, స్పందన, అంజయ్య, సైదులు,సురేష్, రైతులు వెంకట్‌రెడ్డి,మల్లారెడ్డి, శ్రీనివాస్, విజయరెడ్డి, సాంబారెడ్డి,బాబురావు,సైదులు,మధు,పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*త్రిపురారం,21జూన్,ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జ్ ఎంపిడివో విజయకుమారి అన్నారు.శుక్రవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం స్థానిక రైతు వేదికలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు విధిగా హాజరు కావాలన్నారు.మండలంలోని అన్ని గ్రామాల నుండి వివిద సమస్యలపై వచ్చిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం 3 గంటల నుండి 4:30 వరకు ధరఖాస్తుల పరిశీలన చేపట్టి వారి పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తారన్నారు. పరిష్కరించలేని సమస్యలపై 15 రోజుల్లోగా ఫిర్యాదుల పురోగతిపై సమాచారం ఇస్తారన్నారు. ప్రతి ఆర్జిదారుడు వివిద సమస్యలపై సమర్పించే ధరఖాస్తులకు విధిగా నెంబర్ ఇవ ్వాలని,ప్రజావాణిలో ధరఖాస్తు చేసుకునే ఆర్జిదారుడు ధరఖాస్తుతోపాటు ఆధార్,ఓటరుకార్డు,రేషన్‌కార్డులను, ఫోన్ నెంబర్‌లను విధిగా జత చేయాలన్నారు.వితంతు,వికలాంగుల పెన్షన్,ధరణి సవ స్యలకై ఆయా సంబందిత ధృవపత్రాలను జత చేయా లన్నాం ప.ధరఖాస్తుదారులు ఎలాంటి ఆంధోళన చెందకుండా,అపోహలకు తావులేకుండా అవసరమైన సమాచారాన్ని అధికారుల నుండి సేకరించి ఆర్జీలను స్పష్టంగా సమర్పించాలన్నారు.ఆమె వెంట ఎంపివో కోడిరెక్క రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్ ఉన్నారు

## సూర్యాపేట వార్త

## పెండింగ్ వేతనాలను చెల్లించాలి

*మోతె,21జూన్,ప్రభాతవార్త:*



గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని పంచాయతీ కార్మికుల జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవీచంద్ర ,మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేష్‌లు డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎంపిడివో హరిసింగ్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు.గత 5 నెలలుగా కార్మికులకు వేతనాలు రాక ,ఇంటిలో పూట గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేధన వ్యక్తం చేశారు.గ్రామాలను శుభ్రపరిచి అంటువ్యాధులు రాకుండా చూస్తున్నామని,ప్రజారోగ్యమే పరమావధిగా పని చేస్తున్నామని,అయినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వారు వాపోయారు.ఇప్పటి ప్రభుత్వం గతంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ,మహిళా ఉపాధ్యక్షురాలు కాంపాటి నాగమణి, గౌరవ సలహాదారు జలగం తిరుపతయ్య,వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శారీరక సంపదనిచ్చే దివ్య ఔషధం యోగా

*నూతనకల్,21జూన్,ప్రభాతవార్త:*



మానవునికి గల మానసిక ఒత్తిళ్లను దూరం చేస్తూ అందాన్ని,శారీరక సంపదనిచ్చే దివ్య ఔషధం యోగా అని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులచే యోగాసనాలను వేయించి,యోగా ప్రాముఖ్యతను ,విశేషతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక ష్మి,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు గుర్రం యాదగి రిగౌడ్,ం ాజేశ్వరి, యశ్వంత్,వీరన్న,మతిన్,వంశి,రాజేశ్వరి,నవ్య,మౌనిక,సునీత,అనూష,ప్రియ ాంక, మహేశ్వరి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే సీజ్

*త్రిపురారం,21జూన్,ప్రభాతవార్త:*



రవాణా శాఖ నిబంధనల మేరకు వాహనదారులు విధిగా నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని ,అలా లేని వాహనాలను నడిపితే సీజ్ చేస్తామని ఎస్ఐ కైగూరి వీరశేఖర్ తెలిపారు. వాహన తనిఖీల్లో భాగంగా శుక్రవారం 13 నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి వాహనాదారులకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ శాఖ విస్తృత తనిఖీలు చేపడతుందని, వాహనదారులు విధిగా నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని,డ్రైవింగ్ లైసెన్స్, తదితర ధృవ పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని,మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానిదే బాధ్యతన్నారు.అతివేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అన్నారు.

# ఎన్సీసీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఆలేరు (ప్రభాతవార్త): భారతదేశ ప్రజలకు వారసత్వ సంపదగా లభించిన గొప్ప మార్గం యోగ అని, ఇది ఎంతో ప్రాచీన కాలపు పద్ధతి అయినప్పటికీ గత రెండు మూడు దశాబ్దాల కాలం నుండి ఆరోగ్య స్పృహ పరంగా ప్రతి ఒక ఆర్యోగ నిపుణుడు యోగను రిఫర్ చేస్తున్నారని ఎన్సీసీ అధికారి దూడల వెంకటేశ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్సీసీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృఢంగా మార్చే యోగ పరిస్థితి ప్రతి ఒక్కరి జీవితానికి ఎంతో అవసరమని, మనిషి శరీరం చేయగలిగే అత్యుత్తమ వ్యాయామాల్లో యోగా ప్రథమ స్థానాన్ని సంపాదించుకోవడమే కాకుండా, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణకు నోచుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్సీసీ కాడెట్లతో యోగాసనాలు, ధ్యానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి



ప్రధానోపాధ్యాయులు యోగేశ్వర్ రావు, ఉపాధ్యాయులు, సాంబశివ, హరనాథ్ రెడ్డి, నవీన్ కుమార్, ఖాజా అలి, సత్యనారాయణ, మురళి, రవి, వేణు, లక్ష్మమ్మ, స్వర్ణలత, కవిత, మేరీ స్వరూపరాణి, మీరా, తిరుపతి, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహాన్ని ప్రారంభించాలి

వలిగొండ (ప్రభాతవార్త): పాఠశాలలు ప్రారంభమై రెండు వారాలు గడుస్తున్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు ప్రారంబం కాక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినా కానీ ప్రభుత్వం సమస్యల వలయంలో ఉన్న సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు స్వాగతం పలుకుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి సంక్షేమ వసతి గృహాలను ప్రారంభించాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల వసతి బాలికల గృహాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమై రెండు వారాలు గడుస్తా ఉన్న ఇప్పటి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు మాత్రం ప్రారంభం కానీ పరిస్థితి ఉందన్నారు. వెంటనే సంక్షేమ హాస్టల్లో మౌలిక సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు హాస్టల్లు ప్రారంభించాలన్నారు. అదేవిధంగా ఆదర్శ



పాఠశాలలోని హాస్టల్లో వార్డెన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ హాస్టల్లో వార్డెన్ లేక సంవత్సరం గడుస్తా ఉన్న ఇప్పటివరకు ప్రభుత్వం వార్డెన్నులు ఏర్పాటు చేయలేకపోయిందని, వెంటనే ప్రభుత్వం వార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు రక్షణగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వలిగొండ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్, కార్యదర్శి సాయి, భరత్, మహేష్, కార్తీక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త): వంగపల్లిలో స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాలలో డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కుమార్, సీఐ రమేష్ పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలించడం గురించి అవగాహన మార్గదర్శకాలు సూచించారు. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైంది. డ్రగ్స్ అలవాటు మానవ శరీరానికి అత్యంత హానికరం, మానసిక క్షీణతకు దారి తీస్తుంది. యువత డ్రగ్స్‌కు బానిసలైతే కలిగే నష్టాలూ, అలవాటు పడకుండా దూరంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారు. ఒకసారి దీనికి బానిసలైన తర్వాత వీనిని సంపాదించడానికి ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడరు. కావున అడిక్ట్ అయినా వ్యక్తులతో కూడా జాగ్రత్తగా ఉండి హెల్ప్ లైన్ నంబర్స్‌కి సమాయచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో




కళాశాల డైరెక్టర్ కే.ఉదయకుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కే.హేమాలిని, డాక్టర్ మత్స్యగిరి, వేణుగోపాల్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ జీవిత భవిష్యత్తు కోసం మంచి మార్గాన్ని ఎంచుకోవాలి

## -భువనగిరి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.ప్రభాకర్ రెడ్డి

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త): భువనగిరి మున్సిపాలిటీ శివారులో గల రాయగిరి ప్రాంతంలో ఉన్న యూనిటీ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు వాడితే కుటుంబం పైన తనపైన సమాజంపైన పడేటువంటి దుష్పలితాల గురించి, చట్టపరమైన చర్యలు గురించి వివరించారు. విద్యార్థులు తమ మంచి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని, ప్రభుత్వ ఉద్యోగాలు పొంది, అంచలంచలు ఎదిగి స్థిరపడాలని అన్నారు. విద్యార్థులు మంచి మార్గాన్ని ఎంచుకుంటే వారి పిల్లఉల కూడా ఉన్నతమైన స్థితికి చేరుకొని మంచి మార్గాన్ని ఎంచుకుంటారని సూచించారు. దేశ భవిష్యత్తు యువతపైన ఆధారపడి ఉందని, మంచి, చెడు గుర్తించి తల్లిదండ్రుల గౌరవం నిలిపే విధానం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సరిత, ఏవో సునిత, బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







# జర్నలిస్ట్ యూనియన్ ఈసీ మెంబర్‌గా రాజు నియామకం

గుండాల (ప్రభాతవార్త): తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ టిజెయు యాదాద్రి జిల్లా ఈసీ మెంబర్ గుండాల మండలానికి చెందిన బొమ్మగాని రాజును నియమించినట్లు జిల్లా అధ్యక్షులు శానూర్ బాబా తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు, జిల్లా అధ్యక్షులు శానూర్ బాబాకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా డాక్టర్ జయశంకర్ వర్ధంతి

గుండాల (ప్రభాతవార్త):



మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో ప్రొఫెసర్, డాక్టర్ జయశంకర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ఎండి.షర్ఫుద్దీన్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సాధనే జీవితంగా భావించి ఒక్కొక్కరిని పోగేసి కోట్ల మందిని కూడదీసి కవులు, కళాకారులను ఏకం చేసి గల్లీ నుండి ఢిల్లీ దాకా ఉద్యమాన్ని వ్యాప్తి చేసి రక్తపు చుక్క చిందించని ప్రజాస్వామ్య పోరాటానికి వ్యూహ రచించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్య భూమిక పోషించిన వ్యక్తి ప్రొఫెసరన జయశంకర్ ఏనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్నేపర్తి యాదగిరి, మండల నాయకులు పొడిచేటి వెంకన్న, ఇమ్మడి దశరథ, దేవనబోయిన ఐలయ్య యాదవ్, నాయకులు నాగమల్లు, మొగులయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఆరోగ్యం కోసం యోగా తప్పనిసరి

ఆలేరు (ప్రభాతవార్త): మెరుగైన ఆరోగ్యం కోసం యోగా తప్పనిసరి అని ఆలేరు సివిల్ జూనియర్ కోర్టు డాక్టర్ సూర సుమలత అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం సివిల్ కోర్టు ప్రాంగణంలో ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా కార్యక్రమం నిర్వహించారు. మారుతున్న యాంత్రిక విధానంలో మెరుగైన జీవనం కోసం ఆరోగ్య రీత్యా యోగాసనాలు చేయడం ద్వారా మెరుగైన సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. రోజువారీగా ప్రతి ఒక్కరు యోగా చేయడం ద్వారా మానసిక ఒత్తిడి దూరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోర్ట్ సూపరింటెంట్ అశోక్, అసోసియేషన్ అధ్యక్షులు జూకంటి రవీందర్, న్యాయవాదులు రావుల రవీందర్ రెడ్డి, హరికృష్ణ, రవికుమార్, టి.రాజు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా, ఉల్లాసంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

నేరేడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త





అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నేరేడుచర్ల పట్టణం, మండలంలో సేవాభారతి, లయన్స్ క్లబ్, వాసవి వనితా క్లబ్, ఇంపాక్ట్ క్లబ్‌ల ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో సరస్వతి శిశుమందిర్ ఆవరణలో, ప్రగతి విద్యాలయంలో, మేడారంలోని జీలచెరువు వద్ద ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, శారీరక మానసిక సమతుల్యతతోపాటు మానసిక రుగ్మతలు తొలగిపోతాయని, నిత్య జీవితంలో యోగ విధిగా చేయాలన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలోజీవనశైలి మెరుగుదలకు యోగా అత్యంత అవసరమని పేర్కొన్నారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందన్నారు. నేటి ఆధునిక సమాజంలో మానవాళికి వివిధరకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, నిత్యం యోగా సాదనతో సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని పేర్కొన్నారు. అనంతరం సామూహికంగా నిర్వహించిన సూర్యనమస్కారాలు, ధ్యానం, యోగ, ఆసనాలు ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో సేవా భారతి సభ్యులు మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, ఎండివో సోమసుందర్‌రెడ్డి, ఏపి విజయకుమారి, బిజెపి హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ చల్లా శ్రీలతారెడ్డి, వాసవి క్లబ్ జోన్ చైర్మన్లు వీరవల్లి శ్రీలత, కొత్త లక్ష్మణ్, వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మినరసింహారావు, వనితా క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మి ప్రసన్న, గరిడేపల్లి వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, ప్రగతి విద్యాలయం చైర్మన్ కొప్పుల రంగారెడ్డి, ప్రిన్సిపల్ కొప్పుల భాస్కర్‌రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, మాశెట్టి మోహన్, నీల శ్రీనివాస్, సబావత్ రాము, జెగిని సురేష్‌బాబు, జూలూరి అశోక్, కందిబండ శ్రీనివాస్, విజయ్, గొల్ల సుధాకర్, వీరమల్ల సత్యనారాయణ, పాల్వాయి గోపాలకృష్ణ, నిమ్మగడ్డ సుబ్బారావు, రెడ్డిమల్ల వెంకటరమణారెడ్డి, యడవెల్లి వెంకటరెడ్డి, గెల్లి లక్ష్మినారాయణ, పొలిశెట్టి శ్రీనివాస్, ఉరిమల్ల రామూర్తి, రవి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని మరోసారి చూపించిన నేరేడుచర్ల ప్రజలు

## - కోమాలోకి వెళ్లిన నిరుపేద కుటుంబానికి రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం

నేరేడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త



పరిసర ప్రాంతంలో ఏ ప్రమాదం సంభవించిన, గాయపడిన, అనారోగ్యానికి గురైన నిరుపేద కుటుంబాలకు సామాజిక మాధ్యమాల ద్వారా గానీ, స్వచ్ఛంద సేవాసంస్థల ద్వారా గానీ తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న నేరేడుచర్ల పట్టణ, మండల ప్రజలు తలకు గాయమై, మెదడులో రక్తం గడ్డ కట్టి కోమాలోకి వెళ్లిననిరుపేద కుటుంబానికి రూ.2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేసి మరోసారి మానవత్వాన్ని నిరూపించుకున్నారు. నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన కొంజేటి సురేష్ చాలా సంవత్సరాల క్రితం గరిడేపల్లి మండలం ఎల్‌బి.నగర్‌లో నివాసం ఏర్పాటు చేసుకొని జీవనం కోసం నేరేడుచర్లలో కూరగాయాల వ్యాపారం చేసుకొని జీవిస్తూ వ్యాపారరీత్యా ఖమ్మం వెళ్లి బతుకుదెరువు కోసం కూరగాయల వ్యాపారం చేస్తుండగా ప్రమాదవశాత్తు సురేష్ కిందపడి తలకు బలమైన గాయమై మెదడులో రక్తం గడ్డకట్టడంతో కోమాలోకి వెళ్లి నేటికి 8 నెలల్లో రూ.30 లక్షలు ఖర్చుచేసి అప్పుల పాలైన పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు నేరేడుచర్లకు చెందిన సాయిసిరి సూపర్ మార్కెట్ యారవ సురేష్, మాజీ సర్పంచ్, న్యాయవాది సుంకర క్రాంతికుమార్‌ల సారధ్యంలో దాతల సహకారంతో రూ.2,50,000లను సేకరించారు. ఈ మొత్తాన్ని శుక్రవారం ఖమ్మంలో సురేష్ కుటుంబ సభ్యులకు అందజేసి ధైర్యం చెప్పారు. ఈ ఆర్థిక సహాయానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కోమాలోకి వెళ్లిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఏడిఎంఎస్ ఈ బైక్ షోరూం అదినేత అన్నెం బుచ్చిరెడ్డి, ఏడిఎంఎస్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ కంటు రామకృష్ణ, చిన్నపల్లి శ్రీనివాస్, పొనుగోటి శ్రీనివాసరావు, రియల్టర్ హంజద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులలో నులి పురుగులను నివారించి రక్తహీనతను అరికట్టాలి

మేళ్లచెరువు జూన్ 21 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మేళ్లచెరువులో, వివిధ గ్రామాల్లో శుక్రవారం అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరావు మాట్లాడుతూ 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల చిన్నారులందరిలో నులి పురుగులను నివారించి రక్తహీనతను అరికట్టేందుకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్నం భోజనం తర్వాత వేయాలని కోరారు. చిన్నారుల్లో నిర్మూలన చేయడం ద్వారా రక్తహీనత నుండి కాపాడవచ్చన్నారు. పిల్లలందరికీ తప్పనిసరిగా మాత్రలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో అజగర్ అలీ, డాక్టర్ వేణుగోపాల్, కనిశెట్టి నాగేంద్రబాబు, ఆకాశపు పవన్‌కుమార్, వైద్య సిబ్బంది, అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# వైభవంగా రైతుల అరకల పండుగ

## కన్నుల పండువగా అరకల ఊరేగింపు

మేళ్లచెరువు జూన్ 21 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం ఏరువాక పూర్ణిమ సందర్భంగా రైతులంతా అరకల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ పుర వీధులల్లో మేళ తాళములతో వేలాది అరకలతో ఊరేగింపు ఉత్సవం కన్నుల పండువగా సాగింది. రైతులంతా తమ తమ ఎద్దులను, కోడెలను నీటితో శుభ్రంగా కడిగి పసుపు, కుంకుమలు చల్లి వాటిపై రాముడు, లక్ష్మణుడు అను వివిధ పేర్లను పసుపు కుంకుమలతో రాసి ఏరువాక పూర్ణిమ ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న అతి పురాతనమైన అరకల గణపతిస్వామి దేవాలయం చుట్టూ వేలాది అరకల ప్రదక్షణ అత్యంత ఘనంగా సాగింది. రైతులంతా భక్తి శ్రద్దలతో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పాడి పంటలు పుష్కలంగా లభించాలని రైతు కుటుంబ సభ్యులంతా ప్రార్థించుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలల్లో గల రైతు లంతా ఏరువాక పున్నమి అరకల పండుగను ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వేలాది మంది రైతులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ వార్త

# అరుంధతీరాయిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలి

## - సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్

నేరేడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త



అరుంధతీరాయిపై పెట్టిన కేసులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎవరు ప్రశ్నించినా వారిపై తప్పుడు కేసులు పెట్టడం మోడీకి అలవాటైందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించినందుకు అరుంధతీరాయిపై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పివోఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, పార్టీ నాయకులు రంగన్న, శ్యామల, లక్ష్మి, పావని, సత్యక్క, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ వర్ధంతి

నేరేడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త



తెలంగాణ సాధన పోరాట స్ఫూర్తి ప్రదాత, ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ధూళిపాల ధనుంజయనాయుడు, ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్, తక్కెళ్ల నాగార్జున, తునికిపాటి జగన్నాధచారి, రావుల సత్యం , కర్రి సతీష్‌రెడ్డి, ఊదర వెంకన్న, కొమర్రాజు వెంకట్, మీరా, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని మంత్రి ఉత్తమ్‌కు వినతి

నేరేడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఇచ్చిన వినతిపత్రంలో నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య కోరారు. నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాల నుండి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 350 మంది బిసి, ఎస్సీ, ఎస్టీ నిరుపేద మధ్య తరగతి విద్యార్థులు సుదూర ప్రాంతాల నుండి రవాణ సౌకర్యం లేనప్పటికీ ఇబ్బందులతో ప్రయాణం చేస్తూ విద్యనభ్యసిస్తున్నారని, కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏరాప్టు చేస్తామని గత పది సంవత్సరాల నుండి చెపుతున్నప్పటికీ అమలు చేయకపోవడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు విద్యార్థులు దూరమవుతున్నారని, బాల బాలికలకు వేరు వేరుగా హాస్టల్ సౌకర్యం కల్పించాలని, కళాశాలలో రెండు అదనపు గదులకు వెనుక బాగాన ప్రహరీ గోడ నిర్మాణానికి నిదులు మంజూరు చేయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# జటాధార స్కాలర్షిప్‌కు ఎంపికైన ప్రవళిక



**తిరుమలగిరి ప్రభాతవార్త:** జటాధారా ఎడ్యుకేషనల్ టెక్నాలజీ వారు రాష్ట్రంలోని ఎస్ఎస్‌సీ పాసయిన విద్యార్థులకు నిర్వహించిన సూపరన 20 స్కాలర్షిప్ పరీక్షలో టీజీఎంఎస్ అనంతరం విద్యార్థిని పులిగిళ్ళ ప్రవళిక ప్రతిభ చాటి స్కాలర్షిప్ దక్కించుకుంది. గురువారం జటధరా ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ బృందం టీజీఎంఎస్ అనంతారంలో ప్రవళికకు స్కాలర్షిప్ కిట్‌ను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు ద్వారా అందజేశారు. ఈ స్కాలర్షిప్ ద్వారా ప్రవళ్లికకు రెండేండ్లు ఐఐటీ జేఈఈకు ఆన్లైన్ కోచింగ్ ఉచితంగా ఇవ్వబడుతుందని వారు తెలిపారు. ఈ స్కాలర్షిప్ దక్కినందుకు ప్రవళికను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తారు. జటాధారా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, అరుణ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో నిరు పేద మెరిట్ విద్యార్థులకు సహాయం చేయడమే సంస్థ ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషి

### -ఎమ్మెల్యే మందుల సామేలు



**తిరుమలగిరి ప్రభాతవార్త:** తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం చైర్మన్ చాగంటి అనసూయ రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీయుఎఫ్ఐడిసి కింద పది కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రతి వార్డుకు డ్రైనేజీలు, సిసి రోడ్ల ఏర్పాటు కోసం రూ.25లక్షలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. జనాభా ప్రకారం పారిశుద్ధ్య కార్మికులు 56 మంది ఉండాలని, కానీ 32 మంది ఉన్నారని, ఇంకా 24 మందిని పరిశుద్ధ కార్యక్రమం నియమించుకోవడం కోసం తీర్మానం చేశామని తెలిపారు. పారిశుధ్ధ కార్మికులకు దుస్తులు, రైన్ కోట్లు, ఆయిల్ సబ్బులు అందించాలని తీర్మానించామని తెలిపారు. సుందరయ్య కాలనీలోని కస్తూర్బా గాంధీ పాఠశాల వరకు సీసీ రోడ్డు డ్రైనేజ్ కోసం ప్రత్యేకంగా కోటి రూపాయలు నిధులు కేటాయిచామని చెప్పారు. వర్షాకాలంలో అవసరం ఉన్నచోట మొరం పోయడానికి సమావేశం చర్చించి తీర్మానించడం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రామదుర్గారెడ్డి, వైస్ చైర్మన్ సురశ, కౌన్సిలర్లు వై.నరేష్, బత్తుల శ్రీను, జితేందర్, భాస్కర్, ప్రియా లత, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే సామేల్

### -చుట్టపు చూపుగా వచ్చే సిబ్బందిపై చర్యలు తప్పవు



**శాలిగౌరారం ప్రభాతవార్త:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే సిబ్బంది ఇక నుంచి చుట్టపు చూపుగా వస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే మందుల సామేల్ హెచ్చరించారు. శుక్రవారం శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే సామేల్ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎమ్మెల్యే తనిఖీ సమయంలో డాక్టర్ సూర్య శిల్ప, సీహెచ్ఓ వెంకటేశం, పీహెచ్ఎన్ రాములమ్మ, స్టాఫ్ నర్స్ రామకుమారి, డీఈఓ జయశ్రీ, ఇద్దరు ఆయమ్మలు గైర్హాజర్‌గా ఉన్నారు. ఎమ్మెల్యే సామేల్ వెంటనే డాక్టర్ సూర్య శిల్పకు ఫోన్ చేయగా తాను వల్లాల గ్రామంలో నిర్వహిస్తున్న యోగా కార్యక్రమంలో ఉన్నానని చెప్పారు. మిగతా సిబ్బంది ఎందుకు రాలేదని ప్రశ్నించగా వారు లీవ్ పెట్టారని చెప్పింది. లీవ్ పెడితే లీవ్ లెటర్లు ఎక్కడ ఉన్నాయని ఎమ్మెల్యే అడుగగా తనకు ఫోన్ చేసి చెప్పారని డాక్టర్ సూర్య శిల్ప సమాధానం ఇచ్చారు. గైర్హాజర్ అయిన సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకు జిల్లా డీఎంహెచ్ఓకు వివరిస్తానన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కోట్లు ఖర్చు పెట్టి ఆసుపత్రి నిర్మిస్తే చుట్టపు చూపుగా వచ్చే వైద్య సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న హెల్ సూపర్ వైజర్ విజయలక్ష్మీతో ఎమ్మెల్యే ఆరోగ్య కేంద్రం పని తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**-జయప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే**

చిత్తలూరులో కాంగ్రెస్ నాయకుడు గిరిగాని జయప్రకాష్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొన్ని చిత్ర పటానికి పూలమాల వేసి ఆయన చేసిన సేలను కొనియాడారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాదూరి శంకర్ రెడ్డి, బొమ్మగాని రవి, పుల్లూరి దేవేందర్, బెల్లి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహదానం

**పెద్దవూర, జూన్ 21 ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలోని సంగారం గ్రామానికి చెందిన తరి సూరయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి కంకణాల నివేదితరెడ్డి వారి యొక్క ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు అనంతరం వచ్చిన బంధువులకు, గ్రామస్తులకు భోజనాలు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు ఏరుకొండ నరసింహా, పద్మ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కంకణాల శ్రీధర్‌రెడ్డి దంపతులు

**పెద్దవూర, జూన్ 21 ప్రభాతవార్త:** కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగపురం కిషన్ రెడ్డిని వారి స్వగృహంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల శ్రీధర్ రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.






## అంతర్జాతీయ యోగ డే



**తిరుమలగిరి ప్రభాతవార్త:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి ఆధ్వరనయలో అంతర్జాతీయ యోగా డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు ప్రతి ఒక్కరూ ఉదయం, సాయంత్రం వేళల్లో ముప్పై నిమిషాల పాటు యోగా చేసినట్లైతే ఆరోగ్యంతో పాటు, ఆయుష్ ప్రమాణాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, డాక్టర్ పద్మావతి, సీహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, సూపర్ వైజర్ స్వరూప కుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## 50 కేజీల బియ్యం అందజేసిన కొమ్ము సోమన్న



**తిరుమలగిరి ప్రభాతవార్త:** తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామానికి చెందిన మాతంగి ఎల్లమ్మ గుండెపోటుతో మరణించారు. అట్టి మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము సోమన్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆశీస్సులతో వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సువర్ణ సైదులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కొమ్ము వీరేష్, కొమ్ము యాదగిరి, కొమ్ము ఎల్లయ్య, కొమ్ము సాంబయ్య, కొమ్ము చిన్న వెంకన్న, కొమ్ము రమేష్, మదర్ ఉప్పలయ్య, పరుశరాములు, భాస్కర్, వినోద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన మున్సిపల్ చైర్మన్

**తిరుమలగిరి ప్రభాతవార్త:** తిరుమలగిరి మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు శాలువ పుష్పగుచ్చంతో తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు స్వాగతం పలికారు. వారి వెంట కౌన్సిలర్లు వై.నరేష్, హనుమంతు, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 21 ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను చౌటుప్పల్ మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దివీస్ ల్యాబోరేటరీస్ పరిశ్రమ ఆవరణలో యోగా గురువు పాలకుర్ల పాండు ఆద్వర్యంలో దివీస్ ఉద్యోగులతో కలిసి యోగా వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో దివీస్ జిఎంలు పెండ్యాల సుధాకర్‌రావు, ఎస్.రామకృష్ణ, జి.హేమంత్‌కుమార్, సీనియర ఆఫీసర్ కె.శివప్రసాద్, ఉద్యోగులు తదితరులున్నారు. స్థానిక ఫైలాన్ పార్కులో పాలకుర్ల పాండు యోగా మాస్టర్ ఆద్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షులు చినుకని మల్లేశంల ఆధ్వర్యంలో యోగా వేడకలను నిర్వహించారు. యావత్ ప్రపంచానికి యోగాను వెలుగులోకి తీసుకువచ్చిన మహోతన్నత వ్యక్తి ప్రధాని మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, మునుగోడు కన్వీనర్ దూడల భిక్షం, రమనగోని



శంకర్, పోలోజు శ్రీధర్‌బాబు, ముత్యాల భూపాల్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, దాసోజు భిక్షమాచారి, ఆలె చిరంజీవి, అశోక్, కంది లక్ష్మారెడ్డి, భాస్కర్, శ్రీధర్, శ్రీధర్‌రెడ్డి, దేవేందర్, సత్తయ్య, పోలోజు శ్రీనివాస్‌చారి, శివప్రసాద్, సురేష్, కంచర్ల వెంకట్‌రెడ్డి, కొండల్, భాను, శ్రీశైలం, సంతోష్, సత్తిరెడ్డి తదితదరులున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

చౌటుప్పల్, జూన్ 21 ప్రభాతవార్త



రైతులు పండించిన 14 పంటలకు మద్దతు ధరను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని మోడీ చిత్ర పటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షులు చిలుకని మల్లేవంల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన కిసాన్ సమ్మన్ నిధి 17వ విడత నిధులును విడుదల చేశారని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దూడల భిక్షం, ముత్యాల భూపాల్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, ఆలె చిరంజీవి, అశోక్, కాసుల వెంకటేశం , తేలుకుంట్ల శ్రీధర్, ఉబ్బు బుచ్చయ్య, సత్తయ్య, పాండు, అమరేందర్‌రెడ్డి, యాస అశోక్‌రెడ్డి, చింతల ఎల్లేశం, కంచర్ల వెంకట్‌రెడ్డి, వాకిటి శివారెడ్డి, గోశిక నర్సింహా, సుర్కంటి నర్సి రెడ్డి, అమృతం దశరథ, బాలరత్నం, బత్తుల సాయి తదితరులున్నారు.

## మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

చౌటుప్పల్, జూన్ 21 ప్రభాతవార్త

జాతీయ స్థాయిలో వైద్య ప్రవేశానికి నిర్వహించే నీట్‌లో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజిలకు నిరసనగా ఏఐసిసి పిలుపు మేరకు శుక్రవారం చౌటుప్పల్‌లో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజి మూలంగా లక్షల మందికి అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మడల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, నాయకులు ఎం.ఎ.ఖయ్యూం, బొడిగె



బాలక్రిష్ణ, ఊదరి నర్సింహా, రాచకొండ భార్గవ్, మాదగోని శేఖర్, ఊదరి శ్రీనివాస్, ఢిల్లీ శేఖర్‌రెడ్డి, చెరుకు లింగస్వామి, దేప రాజు, ఊడుగు రమేష్, తగరం నాగరాజు, బోయ నవీన్, లచ్చు నాయక్, వెంకట్, పున్న శివ, ఉదయ్, మధు, అజయ్, ముజాయిద్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా సాధనతో మానసిక,శారీరక ఆరోగ్యం



: జిల్లా యువజన,క్రీడల అదికారి కె.ధనంజనేయులు

రామన్నపేట, జూన్21 ప్రభాతవార్త

యోగా సాధనతో మానసిక,శారీరక ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని జిల్లా యువజన,క్రీడల అదికారి కె.ధనంజనేయులు అన్నారు.జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని స్కిల్ డివిలెప్‌మెంట్ శిక్షణ కేంద్రం వద్ద నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిదిగా హాజరై విద్యార్థులు,సిబ్బందితో కలిసి యోగాసనాలు,మెడిటేషన్,సూర్యనమస్కారాలు చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యోగా వల్ల కలిగే శారీరక,మానసిక ,ఆద్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే అంతర్జాతీయ యోగా దినోత్సవ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.యోగా మనసు,శరీరాన్ని ఏకం చేసి ఆరోగ్యాన్ని అందించే సాదనమన్నారు.

రామన్నపేట మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో జిల్లా యువజన, క్రీడల కార్యాలయం, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అసోసియేషన్,ఏరియా అసుపత్రి వైద్యుల బృందం ,ఆయుష్ విభాగం ఆద్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా యువజన,క్రీడల అధికారి కే.ధనంజనేయులు,తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు చినుకాని శివప్రసాద్ లు హాజరై యోగాసనాలు వేశారు.ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా సాధన ఎంతో అవసరమని యోగా,మెడిటేషన్ చేయడం వలన మన జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు.మన మనసు శరీరాన్ని ఏకం చేసేది యోగా అని ,ప్రతి రోజు యోగా సాధన చేయడం వలన మన శరీరం, మనసును ఆరోగ్యంగా ఉంచుకోగలమని తెలిపారు.మన శరీరంలో ఉన్నటువంటి రుగ్మతలను తొలగించడానికి యోగా ఎంతో సహాయపడుతుందని చెప్పారు.పిల్లల నుండి వృద్దాప్యం వరకు ప్రతి ఒక్కరు తమకు అనుకూలమైన సాధనలు చేస్తూ ప్రాణాయామం, మెడిటేషన్ వంటివి చేయడం వలన ఎంతో ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సైదులు,కార్యదర్శి సిలువేరు సైదులు,యోగా అసోసియేషన్ సభ్యులు వెంకట్,సంతోష్ ,పరుశురాములు ,మురళి తదితరులు పాల్గొన్నారు.

## డిండిలో వాహనాల స్వాధీనం

డిండి, జూన్ 21,ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు డిండి సబ్ ఇన్‌స్పెక్టర్ రాజు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి రిజిస్ట్రేషన్ లేని పది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ నంబర్‌ప్లేట్లు లేని వాహనాలను నడపొద్దని, ప్రతి ఒక్కరు రోడ్డుపైకి వచ్చే వాహనాలను విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. లేనిఎడల చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## గాయకునికి సన్మానం


మునగాల ప్రభాతవార్త:



సిడి ఏర్పాటు చేసి నాయకుడు కుడుముల కొండలను గ్రామానికి చెందిన వ్యాపారవేత్త లకుమార వరప్రసాద్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల మండల కేంద్రంలో గుండెపోటుతో మృతి చెందిన భార్య లకుమారపు రత్నామాల పాటతో కూడిన సిడి ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. చిరస్థాయిగా కుటుంబ సభ్యుల మధిలో మెడిలే విధంగా వినసొంపుగా ఏర్పాటు చేసిన పాటల సిడి అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కుమారుడు నాగరాజు, కూతుర్లు, అల్లుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూముల వేలం

కోదాడ ప్రభాతవార్త:



మండల పరిధిలోని తమ్మర బండ పాలెంలో గల దేవల్ బాలాజీ దేవాలయ మాన్యమైన 26 ఎకరాలకు దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం వేలంపాటను నిర్వహించారు. ఈ వేళలో బండపాలెం తమ్మర గ్రామాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు. పలువురు రైతులు రూ.10,70,000కు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఈవో వెంకట చలపతి, కౌన్సిలర్ సామినేని నరేష్, బొల్లు ప్రసాద్, శంబిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్, జూన్ 21 ప్రభాతవార్త** చౌటుప్పల్‌లోని బిసి వెల్ఫేర్ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం జిల్లా బిసి సంక్షేమ అధికారిణి, నోడల్ అధికారిని రమణి సందర్శించి పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ



జూనియర్ కళాశాలను సందర్శించారు. బిసి వసతి గృహాన్ని సద్వినియం చేసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తదితరులున్నారు.

# కోటీశ్వరులను చేయడమే మహిళా పథకం లక్ష్యం

## జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో సెర్ప్, స్త్రీ నిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఆడబిడ్డలను ఆర్థికంగా శక్తివంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని అన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, అందులో సంఘాలను ప్రోత్సహించడం, ఆయా సంఘాలలో మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహాకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్‌కు అవసరమైన ప్రణాళికలు, సహాకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని తెలిపారు. మహిళా శక్తి పథకంలో జిల్లాలో 2024–25 సంవత్సరానికి 16 వేల మంది మహిళా సంఘాలకు సభ్యులకు రూ.87 కోట్ల విలువ గల కార్యాచరణ ప్రణాళికను చేపట్టడం జరుగుతుందని, మైక్రో ఎంటర్‌ప్రైజెస్, పర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, పాల డైరీల ప్రోత్సాహం, మీసేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ పరికరాలు, ఈవెంట్ మేనేజ్మెంట్‌లు తదితర 16 రకాల జీవనోపాదులు ఇందులో భాగమని తెలిపారు. మహిళల ఆర్థిక శక్తిని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకం చాలా మంచి కార్యక్రమమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని సూచించారు. చిరు వ్యాపారులను ప్రోత్సహించాలని, వారికి అవగాహన కార్యక్రమాలు చేపట్టి అండగా నిలబడాలని తెలియజేస్తూ మహిళా శక్తి పథకానికి సంబంధించి లబ్ధిదారులను నిర్ణీత సమయంలోగా గుర్తించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాక అధికారి కృష్ణవేణి, అడిషనల్ డిఆర్‌డిఓ శ్రీనివాస్, డీపీఎంలు, ఏపీఎంలు, సెర్ప్, స్త్రీ నిధి సిబ్బంది పాల్గొన్నారు.



# సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలి

## పనులపై సమీక్షించిన కలెక్టర్




**ప్రభాతవార్త, సూర్యాపేట:** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాలో చేపట్టే పనులు, పథకాలు ప్రజల భాగస్వామ్యంతో జరగాలని, అలాగే స్వయం సహాయక సంఘాల ఆర్థిక బలోపేతానికి అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. శుక్రవారం గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా పంచాయతీ శాఖ ద్వారా చేపట్టిన పనులు, పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిఆర్‌డిఏఓ కార్యాలయ పరిధిలో పనిచేయుకున్న మండల, గ్రామ స్థాయి సిబనంది పనులపై నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. మహిళా శక్తిలో ఉన్న అన్ని అంశాలకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయవలసిందిగా డిఆర్డిఓను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న రైతు భరోసా రైతు బీమా రైతు వేదికలు అమలు తీరును పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ముధ సూదన్ రాజు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కే.సురేష్ కుమార్, ఆయా శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార శాఖపై కలెక్టర్ కూపీ




## సమగ్ర విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్

## విచారణలో నిమగ్నమైన బీసీవో

### వార్త కథనానికి స్పందన

భువనగిరి, ప్రభాతవార్త : కోట్లాది రూపాయలు వెచ్చించి కొరవడిన అధికారుల పర్యవేక్షణ అనే శీర్షికతో వార్త పత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనం జిల్లా సహకార శాఖను కుదిపేసిట్లు అయింది. బుధవారం వార్త పత్రికలో కమీషనర్‌ల లొల్లి అనే శీర్షికతో ప్రచురితమైన కథనంతో పాటు మరిన్ని వివరాలతో మరో ప్రత్యేక కథనం వార్తలో శుక్రవారం ప్రచురితమైన వార్త కథనాల పట్ల జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా లక్షల రూపాయలు వెచ్చించి నిబంధనలను తుంగలో తొక్కుతూ ఏర్పాటు చేస్తూన్న పెట్రోల్ బంకులు అనధికాలంలోనే నిరూపయోగంగా మారుతున్న సంఘటనలపై విచారణ జరిపించేందుకు ప్రత్యేక విచారణ అధికారిని నియమించేందుకు జిల్లా సహాయ అధికారి కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇదిలా ఉండగా ధాన్యం కొనుగోళ్ళ వ్యవహారం నిర్వహించినందుకు సహాకార సంఘాలకు ప్రభుత్వం విడుదల చేస్తున్న కమీషన్ నిబంధనలను విశ్రమించి రైతులకు ప్రయోజనకరంగా లేని పనులకు శ్రీకారం చుట్టి చేతులు దులుపు కుంటున్నారన్న ఆరోపణలు వెలుగులోకి వస్తున్న కథనాల పట్ల ప్రత్యేక దృష్టి సారించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 21 సహకార సంఘాలు ఉండగా ... సహాకార సంఘంలోని బైలాల నిభంధనలకు విరుద్ధంగా తీర్మానాలు చేసి ప్రజాధ నాన్ని దుర్వినియోగం చేస్తే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా శాఖ పరమైన చర్యలు తీసుకునేందుకు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

### ప్రత్యేకాధికారిని నియమించి విచారణ జరిపిస్తాం

### డీసీవో పీ.ప్రవీన్‌కుమార్



నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఉపయోగించినట్లు అయితే బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అందుకు విచారణ అధికారిని నియమించడం జరుగుతుందని జిల్లా సహాయ అధికారి పీ.ప్రవీన్‌కుమార్ తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పెట్రోల్‌బంక్‌లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నిబంధనలను విస్మరించడమే కాకుండా సహకార సంఘం బైలాలకు విరుద్ధంగా దాన్యం కొనుగోలు నిర్వహించినందుకు ప్రభుత్వం నుంచి వచ్చిన కమీషన్ నిధులను ఖర్చు చేసినట్లు విచారణ అధికారి విచారణలో తేలినట్లు అయితే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించే పరిస్థితే లేదని ఆయన హెచ్చరించారు. మరో రెండు, మూడు రోజుల్లో జిల్లా పరిధిలోని సహాకార సంఘాల్లో ధాన్యం కొనుగోళ్ల నిర్వహన చేసిన నిమిత్తం ప్రభుత్వం విడుదల చేసిన ప్యాడీ కమీషన్ నిధులతో ఏ అభివృద్ధి పనులు చేపట్టారో, అవి నిబంధనలకు లోబడి ఖర్చు చేశారన్న వివరాలపై విచారణ జరిపిస్తామని డీసీవో పేర్కొన్నారు.

# నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు




**కోదాడ ప్రభాతవార్త:** పాఠశాలలు కళాశాలల బస్సులకు సంబంధించి రవాణా శాఖ, ప్రభుత్వం నియమ నిబంధనలను పాటించనట్లయితే సదరు విద్యాసంస్థల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవిఐ వెంకటయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని నల్లబండగూడెం వద్ద గల రవాణా శాఖ సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పాఠశాలల, కళాశాలల బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిరవ్హాఇంచి తనిఖీలు నిర్వహించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాసంస్థల వాహనాలు ప్రభుత్వ నిబంధనల మేరకు ఫిట్నెస్‌లను అన్ని ధ్రువపత్రాలను ప్రతి సంవత్సరం తప్పనిసరిగా తనిఖీ చేయించుకోవడంతో పాటు సరియైన ధ్రువపత్రాలను పొందాలన్నారు. నిబంధనలు పాటించకుండా వాహనాలను నడిపినట్లయితే వాహనాలను సీజ్ చేయటంతో పాటు సదరు యాజమాన్యాలపై చర్యలు తీసుకోబడతాయి అన్నారు. ఈ మూడు రోజులలో ఐదు బస్సులను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీలలో ఏఎంవిఐలు దీప్తి, ఆదిత్య, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డు ఏర్పాటుపై మంత్రి ఉత్తమ్‌కు వినతి

**మునగాల ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న సర్వీస్ రోడ్ పూర్తి చేయాలని కోరుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని హైదరాబాదులో కలిసి వినతి పత్రాన్ని ఎమ్మెస్ విద్యాసంస్తల చైర్మన్ పందిరి నాగిరెడ్డి సామాజిక కార్యకర్త గంధం సైదులు, ముకుందాపురం మాజీ ఉపసర్పంచ్ పనస నాగేశ్వరరావు, సైదులు, శ్రీనివాస్ అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మునగాల మండలంలో ప్రధాన సమస్యలె ౖనా మునగాల మసీదు ముందు నుంచి అసంపూర్తిగా వదిలేసిన సర్వీసు రోడ్డును నిర్మాణం చేయించాలని మునగాల పిహెచ్సి ఆసుపత్రిని 24 గంటల ఆసుపత్రిగా మార్చి పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలని, అర్ధాంతరంగా రద్దు చేసిన 108 వాహనాన్ని మునగాలోనే ఏర్పాటు చేయించాలని కోరారు.



# గణపతి పూజతో సాంప్రదాయబద్ధంగా ప్రారంభమైన లక్ష లక్ష్మీ గణపతి హోమం

రాజాపేట ప్రభాతవార్త:

లక్ష్మీ గణపతి ఉపాసకులు బ్రహ్మశ్రీ త్రిగుళ్ళ శ్రీనివాస శర్మచే రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శుక్రవారం పాంచాహ్నిక దీక్షతో లక్ష లక్ష్మీ గణపతి హవనము సాంప్రదాయ బద్ధంగా ప్రారంభమైంది. బ్రహ్మాది దేవతలు ఎల్లరు సకల కార్యక్రమముల ప్రారంభమునకు ముందు ఏ దేవుని పూజించి కృతార్థులు కాగలిగినారో అట్టి గజవదనుని అనుగ్రహము వలన మనమందరం చేయు సకల కార్యక్రమములు నిర్విఘ్నముగా కొనసాగి ఐశ్వర్య సిద్ధి కలగాలని, సకల జనులు సుఖశాంతులతో వర్ధిల్లాల్లి అనే సత్సంకల్పంతో లోకకళ్యాణార్థం సకల దేవతా నిలయం అయిన రామకృష్ణ సాయి మందిరంలో పాంచాహ్నిక దీక్షతో లక్ష లక్ష్మీ గణపతి హవనము జ్యేష్ట మాసంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు, ఆలయ అర్చక స్వావములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ తెలిపారు. జ్యేష్ట శుద్ధ చతుర్ధశి శుక్రవారం 21వ తేదీ నుండి 25వ తదేఈ జేష్ఠ బహుళ చవితి(సంకష్టహర చతుర్థి) మంగళవారం వరకు ఐదు రోజులపాటు జరగనున్నట్లు వివరించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనము, రుత్విగ్వరణము, కలశ స్థాపన, గణపతి మూల విగ్రహానికి పంచామృత అభిషేకములు, అగ్ని ప్రతిష్ట, ఆవాహిత దేవత హవనము, లక్ష్మీ గణపతి మూల మంత్ర హవనములు సాయంత్రం 6 గంటల నుండి స్వామివారికి ప్రదోషకాల పూజ, గరిక పూజ, ఏకవిశంతి మోదక సమర్పణ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. పూజా కార్యక్రమంలో బెజుగం లింగమూర్తి లావణ్య, పబ్బోజు శ్రీనివాసచారి లలిత, బిర్రు శ్రీనివాసులు స్వరూప, ఎక్కల దేవి సోమరాజు పార్వతి, ఉప్పల రమేష్ స్వప్న దంపతులు పూజల్లో పాల్గొనగా బల్ల దామోదర్, బిర్రు శ్రీనివాసులు భాగ్య, నంగునూరి రాజు, బుడమ సత్యనారాయణ, పద్మ, బెజగం నాగభూషణం, నాల్ల పద్మ, పెద్ది సంతోష్ సంతోషిని పుల్లూరు శ్రీనివాసులు, మార్త జగదీశ్వర్, బుడమ నిశాంత్, పబ్బోజు రాధమ్మ, రాళ్ల బండి యశోద, కునూరు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఆలయ ట్రస్ట్ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రసస్ట అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తెలిపారు.

# రాజాపేటలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో భాగంగా శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులచే యోగాసనాలు, ప్రాణాయామం ధ్యానం చేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పతంజలి మహర్షి ప్రపంచ మానవాళికి అందించిన గొప్ప వరం యోగా అని, ప్రతిరోజు యోగా అభ్యాసం చేసినట్లైతే ఉన్నత వ్యక్తిత్వ నిర్మాణం జరిగి శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వత పెంపొంది తద్వారా ఉత్తమ సమాజం, దేశం నిర్మాణం జరుగుతుందని తెలిపారు. మనస్సును, శరీరాన్ని ఏకం చేసే యోగాభ్యాసము మానవాళి సంక్షేమానికి తప్పనిసరి అని తెలిపారు. ఇంత గొప్పదైన యోగా కేవలం భారతీయులకే పరిమితం కావద్దని, ఇది విశ్వవ్యాప్తం కావాలన్నా సంకల్పంతో 2015లో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి సంవత్సరం పగటి సమయం అధికాంగా ఉండే జూన్ 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపాలని ఐక్య రాజ్య సమితిలో ప్రతిపాదించి ఆమోదింపజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిందం మహేష్, ఇప్ప సంజీవులు, పి.రాధిక, బాశెట్టి విష్ణు, జక్కుల ప్రభాకర్, కె.కరుణ, పి.శ్రీనివాస్, వై.నిరంజని, పి.రవీందర్, బి.నరేందర్, కె.రోహిణి, బి.పెద్ది రాజుకుమార్, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# నేటి విద్యుత్ అంతరాయానికి సహకరించాలి

త్రిపురారం,21జూన్,ప్రభాతవార్త:



మండలంలోని కొండప ల్లి,కావ ారెడ్డిగూడెం, జి.అన్నారం ,కంఎ ాలపల్లి , బృందావరపురం తదితర గ్ర ావ ాలకు విద్యుత్ సరఫరా చేస్తున్న నిడమనూరు మండలం ఎర్రబెల్లి 33 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఈ నెల 22 ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయ నున్నట్లు త్రిపురారం విద్యుత్ ఏఈ నాగిళ్ల రవీందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా మరమ్మత్తు పనులు చేస్తున్నందున వినియోగదారులు సహకరించాలన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభోత్సవం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధి 6వ వార్డు వడ్డెర బస్తీ కాలనీలో డిఎంప్ నిధులతో సీసీ రోడ్డు పనులు శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్, 1వ వార్డు కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, మల్లెల మల్లెపు, ఉప్పలయ్య, అంగిడి ఆంజనేయులు, పోరళ్ళ సతీష్, మల్లెల శ్రీకాంత్, బీజన భాస్కర్, ఆలేటి పాండు, దండగుల యాదగిరి, మార్ల సత్తయ్య, శంకర్, శ్రీను, వల్లభ కుమార్, జట్ట సిద్ధులు, రాజు, అశోక్, గణేష్, విజయ్, శ్రీధర్, కాసుల భాస్కర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రాహుల్ గౌడ్ నియామకం

తుర్కపల్లి ప్రభాతవార్త:



యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన కొకొండ రాహుల్ గౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాహుల్ గౌడ్ మాట్లాడుతూ.. తనను నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రథసారథి, తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ భాయ్, మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది శ్రవణ్ రెడ్డి, సంతోష్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# గంధమల్ల చెరువు కట్ట మరమ్మత్తుల పనులు ప్రారంభం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలంలోని గంధమల్లలో చెరువు కట్ట మరమ్మత్తుల పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కట్ట మరమ్మత్తులు, ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభించినట్లు, అందుకోసం రూ.3,50,000 నిధులు మంజూరు అయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీలు అతి త్వరలో అమలు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాంపతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికాంత్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్, బోళ్ల నరసింహులు, ఓబీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి తిరుపతి, కుంభం సత్తయ్య, సాప మహేష్, బొత్త దయానందు, ఆవుల కృష్ణ, ఉప్పరి బాలయ్య, సాగర్ల కిష్టయ్య, సిరిగిరి నరసయ్య, జక్కుల బాలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

వలిగొండ ప్రభాతవార్త:

అప్పుల బాధ తాలలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వలిగొండ మండలంలోని రేడ్లరేపాక గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు.. జోర్కనరేష్(31) గత రెండు సంవత్సరాల నుండి 4 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తి పంట వేయగా వాతావరణం పరిస్థితుల కారణంగా పంట దిగుబడి రాక రూ.4,50,000 అప్పు కాగా, అప్పులు ఎలా తీర్చాలో తోచక మనస్థాపానికి గురియై ఈనెల 20న క్రిమిసంహారక మందు సేవించి అపస్మారక స్థితిలోకి వెల్లగా అతని సోదరుడు జోర్క సంజీవ చూసి వైద్యం కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుని సోదరుడు సంజీవ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు హెడ్ కానిస్టేబుల్ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు.

# జయశంకర్‌కి నివాళులర్పించిన ప్రభుత్వ విఫ్ బీర్ల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

హైదరాబాదులోని శాసనసభ కార్యాలయంలో శుక్రవారం స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కలిసి ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఈరోజు స్వేచ్ఛ వాయువు పీల్చుకుంటున్నామంటేనే జయశంకర్ తొలిదశ మలిదశ ఉద్యమం ఫలితమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమంలో ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తి ఉందని, మొన్న జరిగినటువంటి బడిబాట కార్యక్రమంలో ప్రొఫెసర్ బడిబాట అనే నామకరణంతో ఆ కార్యక్రమం చేపట్టామన్నారు. జయశంకర్ ఆలోచనలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని, వారి కలలు కన్నటువంటి తెలంగాణను న్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రొఫెసర్ జయశంకర్‌ని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలు సాధిస్తామని తెలిపారు.



# ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూ జ కార్యక్రమ ం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగోదా వేణుగోపాల భజన మండలి వారిచే అంగరంగ వైభవంగా భజన కార్యక్రమం చేశారు. ఈ కార ్య క్రమంలో ఆలయ ఇంఛార్జ్ కార్యనిర్వహణ అధికారి వెంకట చలపతి, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, ఎరగాని గోపాలం, సైదులు, పుష్పావతి, ఆలయ సిబ ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, గుండు సురేష్, అనసూర్య, లక్ష్మి, అరుణమ్మ, కాల్వ రాంబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు యోగా చేసి ఆరోగ్యాన్ని పొందాలి

మేళ్లచెరువు జూన్ 21 (ప్రభాతవార్త)

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్స వ కార్యక్రమాలను ప్రభుత్వ, ప్రైవేట్ అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భూక్యా సైదానాయక్ మాట్లాడుతూ విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక ్కరు యోగా చేయ డం వల్ల శారీరకంగా, మానసికంగా ప్రశాంతత పొందవచ ్చని, నిత్యం యోగా చేయడం వల్ల మనసు తేలికవుతుందని, ఒత్తిడిని సులువుగా దూరంగా చేసుకోవచ ్చని వైద్యులు నయం చేయలేని ఎన్ని దీర్ఘకాలిక వా ్యధులను యోగా ద్వారా అదుపులో ఉంచుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరు ప్రతినిత్యం ఓపికగా, శ్రద్ధగా



యోగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# నోటు పుస్తకాల పంపిణీ

బీబీనగర్, జూన్ 21 (ప్రభాతవార్త)



బీబీనగర్ మండలం మాదారం గ్రామానికి చెందిన వెలువర్తి సాయికిరణ్ జయంతి సందర్భంగా ఆయన సోదరుడు ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు వెలువర్తి శ్రీకాంత్ గ్రామ పాఠశాల విద్యార్థులకు సమకూర్చిన నోటు పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మాదారం గ్రామ పాఠశాల పరిస్థితి దుర్భరంగా ఉందని, ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండి.రిజ్వాన బేగం, శివశంకర్, రాంబాబు తదితరులున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, జూన్ 21 (ప్రభాతవార్త)



చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కాపురం నర్సింహా అనారోగ్యంకు గురి కాగా చికిత్స నిమిత్తం ఆ కుటుంబానికి రాజీవ్ స్మారక భవన్ చైర్మన్ డా॥రావుల మాధవరెడ్డి సమకూర్చిన రూ.20 వేల నగదును శుక్రవారం ఆ కుటుంబానికి ట్రస్టు కార్యదర్శి ఎం.ఎ.ఖయ్యూం, నల్ల నర్సింహ, బ్లాక్, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దగోని రమేష్‌గౌడ్, రాచకొండ భార్గవ్, ఎర్ర విక్రమ్, మాదగోని శేఖర్, శ్రీవెల ఇల శివకృష్ణ, పన్నాల రాజేందర్‌రెడ్డి, ఊదరి నర్సింహా తదితరులున్నారు.

# బొడ్రాయి వార్షికోత్సవం

నార్కట్‌పల్లి, జూన్ 21 (ప్రభాతవార్త)

మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో ఈ నెల 26,27 తేదీలలో గ్రామ బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సములను నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దార యాదయ్య తెలిపారు.శుక్రవారం ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించి ఉత్సవాలలో ప్రజలందరు శాంతియుతంగా పాల్గొని భక్తిభావంతో గ్రామఅభివృద్ధికి ప్రత్యేక పూజలు చేయాలని తద్వారా అందరిలో స్నేహభావం పెరుగుతుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, నర్ర నర్సింహ్మారెడ్డి, బెల్లి గణేష్ , మచ్చ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్‌టీయు ఆధ్వర్యంలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



పెద్దవూర, జూన్ 21 (ప్రభాతవార్త):

పీఆర్‌టీయు పెద్దవూర మండలశాఖ తరపున జీహెచ్‌ఎంలుగా ప్రమోషన్ పొందిన సీహెచ్.సత్యనారాయణ, సీహెచ్.శ్రీనివాస్, చిన్న నారాయణరెడ్డిలను శుక్రవారం ఘనంగా సన్మానించారు. వారికి పీఆర్‌టియుటీఎస్ డైరీ క్యాలెండర్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డి.వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సక్రునాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, నామిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పాపిరెడ్డి, జిల్లా కార్యదర్శి రవీందర్, సీఆర్‌పీ పరమేష్, శంకర్, వెంకట్‌రెడ్డి, మహేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధీ హామీ పథకం ఆధ్వర్యంలో ఘనంగా యోగ దినోత్సవం

పెద్దఅడిశర్లపల్లి,జూన్ 21,(ప్రభాతవార్త):



మండలంలోని ఉపాధిహామీ కూలీలు,అధికారులు సంయుక్తంగా జిల్లా డిఆర్‌పి అధికారుల ఆదేశాల మేరకు గుడిపల్లి మండలంలోని గుడిపల్లి గ్రామపంచాయతీలో మహాత్మగాంధి జాతీయ ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అంతర్జాతీయ యోగ దినోత్సవన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది,ఈ సందర్భంగా గుడిపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకంలో అమృత సరోవర్‌లో ఏర్పాటు చేసిన చెరవు కట్ట వద్ద,రోళ్లకల్ గ్రామంలోని ఉపాధీ కూలీలు పని చేస్తున్న పని ప్రదేశాల వద్ద ఎంపిడివో ఎల్.చంద్రమౌళి ఆధ్వర్యంలో కూలీలకు,సిబ్బందికి యోగ ప్రదర్శనాలు చేయించడం జరిగింది,అనంతరం ఆయన మాట్లాడుతూ యోగ మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం పెంపోదించుకోవచ్చని ఆయన అన్నారు.ప్రజలందరు తప్పనిసరిగా యోగను అలవర్చుకోవడంతో శరీర అవయవాలు పెంపొందించుకోవడంతో పాటు వేదశక్తి,చురుకుదనాన్ని పెంపొందుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఈసీ నాగేంద్రచారి,టిఏ,గిరిబాబు, పంచాయతీ కార్యదర్శులు నవీన్.వినోద్‌లు ,ఫీల్డ్ అసిస్టెంట్లు రవి,అనిత తదితరులు పాల్గొన్నారు.

# వెంకట రామాపురంలో మిషన్ భగీరథపై ఇంటింటి సర్వే

మేళ్లచెరువు జూన్ 21 (ప్రభాతవార్త)



మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో శుక్రవారం మిషన్ భగీరథపై ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి ్ర ఆకాశపు పవన్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటిలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వే కార్యక్రమం పూర్తి చేశామని, సర్వే బృందం అన్ని వివరాలు నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో 20 మంది సర్వే బృందం , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్ త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలి

### - బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, జూన్ 21 (ప్రభాతవార్త):



స్వరాష్ట్ర సాధన కోసం అవిరళ కృషి చేసిన సిద్ధాంతకర్త అమరజీవి జయశంకర్ సార్ అని అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్ర పటానికి పూమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీశైలం, నాయకులు గోపగాని శ్రీనివాస్, తడకమళ్ల రవి కుమార్, సంతోష్, సాయి తదితరులు

# మైనార్టీ గురుకుల పాఠశాలలో పలు పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

కొండమల్లేపల్లి, జూన్ 21 (ప్రభాతవార్త):

మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేయుటకు అన్ని సబ్జెక్టులకు మహిళ, పురుష అభ్యర్థులు టీజీటీ, పీజీటీ,జెఎల్‌కు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి టి.విజేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థుల విషయ పరిజ్ఞానం, బోధనా నైపుణ్యం, అనుభవం ఆంగ్లభాషా పరిజ్ఞానం, డెమో ఆధారంగా మెరిట్ జాబితా తయారు చేసి అవుట్ సోర్సింగ్ విధానంలో అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. మూడు సంవత్సరాల అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, నాన్ టీచింగ్ సిబ్బంది,డీఈవో, హాస్టల్ వార్డెన్, స్టాఫ్‌నర్సు కొరకు ఆసక్తి కల అభ్యర్థులు తమ దరఖాస్తులను, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో లేదా రిజినల్ లెవల్ కోఆర్డినేటర్ కార్యాలయం నందు 26-06-2024 వరకు సాయంత్రం 5గంటల వరకు సమర్పించాలని కోరారు.

# ఘనంగా యోగా దినోత్సవం

నార్కట్‌పల్లి, జూన్ 21 (ప్రభాతవార్త)

మండలంలోని అమ్మనబోలు గ్రామం న్యూ బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయులు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులతో యోగాసనాలను సాధన చేయించారు.

# అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలి

చౌటుప్పల్, జూన్ 21 (ప్రభాతవార్త)

విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అధిక ఫీజులతో పేద ప్రజలను పీడిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ దబ్బటి శేఖర్ కోరారు. నిబంధనలను అతిక్రమించి నోటు పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫారాలను విక్రయిస్తే సదరు పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలన్నారు.